Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 198 విశాఖపట్నం, 19 మే 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఇళ్ల నిర్మాణంపై జగన్ సమీక్ష : 3.7 లక్షల ఇళ్లు పూర్తి



అమరావతి: గృహనిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు. నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందించారు.

గడచిన 45 రోజుల్లో హౌసింగ్ కోసం రూ.1085 కోట్లు ఖర్చు చేశామన్న అధికారులు. ఇప్పటివరకూ 3.70 లక్షల ఇల్లు పూర్తి. రూఫ్ లెవల్.. ఆపైన నిర్మాణంలో ఉన్నవి 5.01లక్షల ఇళ్లు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తవుతుందని వెల్లడించిన అధికారులు. మరో 45 రోజుల్లో వీటిని పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు. బేస్‌మెంట్ లెవల్ దాటి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు 8.64లక్షలుపైనే. వీటి పనులనూ వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామన్న అధికారులు. సీఎం ఆదేశాలమేరకు జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్లు కూడా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్నారని వెల్లడించిన అధికా రులు. సీఎం ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణంలో వాడే మెటీరియల్ నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీ క్షలు చేస్తున్నామన్న అధికారులు. సీఎం ఆదేశాల మేరకే ఇళ్ల లబ్ధిదారులైన మహిళలకు మరింత భరోసాగా బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం. ఇప్పటివరకూ 11.03 లక్షల మందికి రూ. 35 వేల చొప్పున రుణాలు. రూ. 3886.76 కోట్లమేర పావలా వడ్డీకే రుణాలు.

సీఆర్డీయే ప్రాంతంలో పేదల ఇళ్లనిర్మాణ పనులు వేగంగా ముందుకు తీసుకెళ్లాలన్న సీఎం. ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం.... వేగంగా నిర్మాణ పనులును ముందుకు తీసుకెళ్లేలా కార్యాచరణ చేయాలన్న సీఎం. ఇళ్లులేని నిరుపేదలకు సాధ్యమైనంత త్వరగా ఇళ్లు కట్టించి అప్పగించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం. పేదలకు ఎంత త్వరగా ఇళ్లు సమకూరిస్తే.. వారి జీవితాలు అంతగా బాగుపడతాయన్న సీఎం. సీఆర్డీయే ప్రాంతంలో పట్టాల పంపిణీకి అన్నిరకాల చర్యలు తీసుకున్నామన్న అధికారులు.

(మిగతా 2లో)

## జల్లికట్టుకు గ్రీన్ సిగ్నల్.. సుప్రీంకోర్టు



తమిళనాడు సంప్రదాయ క్రీడ 'జల్లికట్టు' విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జల్లికట్టు ఆడేందుకు వీలుగా తమిళనాడు ప్రభుత్వం చేసిన చట్టాన్ని సమర్థించింది. జల్లికట్టు పోటీలపై ఎలాంటి నిషేధం లేదని చెప్పింది.

2014లో జల్లికట్టుపై సుప్రీం కోర్టు విధించిన నిషేధాన్ని జస్టిస్ కేఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం సవరించింది. జంతు హింస చట్టం జల్లికట్టుకు వర్తించదని కీలక వ్యాఖ్యలు చేసింది. జల్లికట్టు అనేది తమిళనాడు సాంస్కృతిక వారసత్వంలో భాగమని అసెంబ్లీ ప్రకటించినప్పుడు.. అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని న్యాయవ్యవస్థ వ్యక్తం చేయబోదని వ్యాఖ్యానించింది.

ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా తమిళనాడులో జల్లికట్టు క్రీడను నిర్వహిస్తారు. సుప్రీంకోర్టు 2014లో జల్లికట్టును నిషేధించగా.. తమిళనాడు వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి.

(మిగతా 2లో)

## టిడ్కో ఇళ్లకు ఋణాలపై బ్యాంకర్లతో కమిషనర్ భేటీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టిడ్కో ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఋణాలు త్వరతగతిన మంజూరు చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ వివిధ బ్యాంకుల అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిచే దబ్బంద, సత్యనారాయణ పురంలలోని టిడ్కో ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని, అందుకు లబ్ధిదారులందరికీ బ్యాంకు ఋణాలు

(మిగతా 2లో)

## కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధ రామయ్య ఖరారు : శనివారం ప్రమాణ స్వీకారం



కర్ణాటక ముఖ్యమంత్రి ఎవరవుతారనే ఉత్కంఠకు తెరపడింది. సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ను కర్ణాటక కొత్త సీఎంగా కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా వెల్లడించిన విషయం తెలిసిందే. సీఎం పీఠం కోసం చివరి వరకు పోరాడిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్‌ను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారంతోపాటు నూతన కేబినేట్ మే 20న(శనివారం) కొలువుదీరనుంది.

కాగా 75 ఏళ్ల సిద్ధరామయ్య కర్ణాటక 24వ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. రాజకీయాల్లో 45 ఏళ్ల సుదీర్ఘ అనుభవం అన్న ఆయన గతంలో 2013 నుంచి 2018 వరకు పూర్తికాలం సీఎం పదవిలో కొనసాగారు. కర్ణాటకలో ముఖ్యమంత్రిగా అయిదేళ్ళ పూర్తికాలం పదవిలో ఉన్న మూడో వ్యక్తి కూడా. గతంలో దేవరాజ్ అర్స్, ఎస్. నిజలింగప్ప మాత్రమే అయిదేళ్ళ పూర్తి చేశారు. 1956 నుంచి తీసుకుంటే.. ఇప్పటి వరకు కేవలం ముగ్గురు వ్యక్తుల మాత్రమే పూర్తికాలం పదవిలో కొనసాగారు. వారంతా కాంగ్రెస్‌కు చెందినవారే కావడం విశేషం.

**చదువు, కుటుంబం**

నాలుగు దశాబ్దాల రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న సిద్ధరామయ్య జీవితంలో అనేక మలుపులు చోటు

(మిగతా 2లో)

## టిడ్కో ఇళ్లు మీ ఆస్తి... ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవద్దు: చంద్రబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విశాఖ పర్యటనలో భాగంగా పెందుర్తిలో టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో సమావేశం అయ్యారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో సకల వసతులతో నిర్మించిన ఇళ్లను ఇప్పటికీ తమకు కేటాయించకపోవడంపై లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు.

"1983లో ఎన్టీ రామారావు పక్కా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఆయన స్ఫూర్తిగా పేదవాడి సొంతింటి కల నిజం చేయాలనేదే నా లక్ష్యం. భారత కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రారంభించాను. నీరు, రోడ్లు, కరెంటు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాం.

300, 365,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేపట్టాం. నాడు 7.50 లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. మొత్తం ఇళ్ల నిర్మాణంపై 30 వేల కోట్లు ఖర్చు చేశాం. మంజూరు అయిన టిడ్కో ఇళ్లలో 3.15 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తామని నాడే చెప్పాం. 40 నుంచి 60 అడుగుల రోడ్లతో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు డిజైన్ చేశాం.

ఇప్పుడు ఈ ప్రభుత్వం ఒక సెంటు స్థలం ఇస్తామంటున్నారు. 12 అడుగుల రోడ్డు మాత్రమే జగన్ చెప్పిన కాలనీల్లో రోడ్డు వస్తుంది. ఈ రోడ్డుపై రెండు వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది.

టిడ్కో కాలనీల్లో సిమెంటు రోడ్లు వేశాం. పార్కులు

(మిగతా 2లో)

## మాస్టర్ ప్లాన్ మార్పులకై జీఓ 66 జారీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ యాక్ట్, 2016 అమలులోకి వచ్చిన తర్వాత, డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటయ్యాయని డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, A.P., మంగళగిరి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. లిఅయితే, డెవలప్‌మెంట్ అథారిటీలు పరిమిత సాంకేతిక నైపుణ్యంతో మాస్టర్ ప్లాన్‌లను సిద్ధం చేస్తున్నప్పటికీ, ప్రాదేశిక ప్రణాళిక నాణ్యతను నిర్ధారించడం లేదు.

ప్రస్తుతం, డెవలప్‌మెంట్ అథారిటీల కోసం మాస్టర్ ప్లాన్‌లను సిద్ధం చేసేటప్పుడు వివరణాత్మక మార్గదర్శకాలు లేదా విధానాలు అనుసరించడం లేదు.

అలాగే, రిపోర్టింగ్ ఫార్మాట్‌లు, శాటిలైట్ ఇమేజ్ క్వాలిటీ, RFP ప్రిపరేషన్, కన్సల్టెన్సీ ఛార్జీల ఫిక్సింగ్, కన్సల్టెంట్స్ మరియు టౌన్ ప్లానింగ్ స్టాఫ్ పాత్ర మరియు బాధ్యతలతో కూడిన మాస్టర్ ప్లాన్‌ల తయారీలో ఏకరూపత మరియు ప్రామాణీకరణ లేదు. కాబట్టి మాస్టర్ ప్లాన్‌ల తయారీకి మార్గదర్శకాలను జారీ చేయాలని DT&CP ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాత, ప్రభుత్వం ఈ ఉత్తర్వుకు అనుబంధంగా ఉన్న మాస్టర్ ప్లాన్ తయారీకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేస్తూ జీవో ను తీసుకొచ్చింది.

అందుకు సంబంధించిన పూర్తి వివరాలను జీవో నెం "66" లో పొందుపరిచింది.

దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ యాక్ట్, 2016లోని సెక్షన్ 3(1) కింద నోటిఫై చేయబడిన అన్ని అభివృద్ధి ప్రాంతాలకు ఇవి వర్తిస్తాయని పేర్కొంది.

అలాగే అన్ని మాస్టర్‌ప్లాన్‌లు, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఈ మార్గదర్శకాల క్రింద నిర్దేశించిన విధానం ప్రకారం తదుపరి దశలను అనుసరించాలని జీవోలో పేర్కొంది ప్రభుత్వంలి. లిఅందుకు సంబంధించిన అభ్యర్థనలు, మ్యాప్ తయారీ, సర్వేలు మరియు ఫీల్డ్ డేటా సేకరణ, మాస్టర్‌ప్లాన్ నివేదిక, డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్ కోసం సాంకేతిక ఆమోదం, మాస్టర్‌ప్లాన్ ప్రచురణ, ప్రజల నుండి స్వీకరించబడిన అభ్యంతరాలు & సూచనలు, అలాగే చివరి మాస్టర్‌ప్లాన్ & మ్యాప్ 4 తయారీకి ప్రభుత్వం నుండి సాంకేతిక ఆమోదం, మంజూరు కోసం ప్రభుత్వానికి సమర్పణ వంటి అంశాలపై సూచనలను ఈ జీవో నెం "66 లో" పొందుపరిచింది

## జగనన్న విద్యాదీవెనకు దరఖాస్తులకై ఆహ్వానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాపు విద్యార్థులతో సహా ఎస్సీ/ఎస్టీ/ బీసీ/ మైనారిటీ/ ఈబీసీలకు చెందిన అర్హులైన విద్యార్థులకు పీజీ/పీహెచ్‌డీ/ఎంబీబీఎస్ కోర్సులు అభ్యసించేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తోందని సమాచారం. తాజా %ఖు% లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ ర్యాంకింగ్స్ 2023 ప్రకారం టాప్ 50 ఇన్‌స్టిట్యూషన్‌లు/యూనివర్శిటీలలోని 21 విస్తృత వర్గం సబ్జెక్టులు.

విదేశాల్లో దాదాపు 379 యూనివర్సిటీలు/ సంస్థలు (మొత్తం మీద) పథకం కింద ఆర్థిక సహాయం పొందేందుకు సంబంధిత సబ్జెక్ట్ కేటగిరీల్లో అర్హత కలిగి ఉన్నాయి.

**సబ్జెక్టులు ఇలా ఉన్నాయి**

అకౌంటింగ్ మరియు ఫైనాన్స్ అగ్రికల్చర్ అండ్ ఫారెస్ట్రీ, ఆర్కిటెక్చర్ మరియు బిల్ట్ ఎన్విరాన్మెంట్, కళ మరియు డిజైన్, విద్య మరియు శిక్షణ, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ ఇంజనీరింగ్-మినరల్స్ మరియు గనుల తవ్వకం, ఇంజనీరింగ్ -పెట్రోలియం, ఆతిథ్యం, విశ్రాంతి, నిర్వహణ, ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ బయోలాజికల్ సైన్సెస్, లా మెడిసిన్, వ్యాపారం, రసాయన శాస్త్రం, కమ్యూనికేషన్ మరియు మీడియా వ్యూహం, కంప్యూటర్ సైన్సెస్, ఎకనామిక్స్ మరియు ఎకనామెట్రిక్స్, సహజ శాస్త్రాలు, భౌతిక శాస్త్రం మరియు ఖగోళ శాస్త్రం.

క్వాలిఫైయింగ్ కోర్సులో 60% మార్కులు లేదా తత్సమాన గ్రేడ్ ఉన్న విద్యార్థులు ఈ పథకం కింద అర్హులు.

ఎంబిబిఎస్ కోర్సులో చేరాలనుకునే ఇంటర్మీడియట్ విద్యార్థుల విషయంలో, నీట్ పరీక్షలో అర్హత సాధించి ఉండాలి.

జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద అర్హులైన మరియు ఎంపికైన వారికి 100% ట్యూషన్ ఫీజు (OR) రూ.1.25 కోట్లు SC/ST/BC/మైనారిటీ విద్యార్థులకు ఏది తక్కువైతే అది మంజూరు చేయబడుతుంది. ఇతర కేటగిరీ విద్యార్థుల విషయంలో 100% ట్యూషన్ ఫీజు లేదా

(మిగతా 2లో)

## తెలుగు భాష, సాహిత్య, సాంస్కృతిక వికాసానికి దీపదారి కొమర్రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాష, సాహిత్య, చరిత్ర పరిశోధనా పితామహుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా కొమర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ చరిత్రగర్భంలో తెరమరుగవుతున్న సాహితీ స్రష్ట ను గుర్తు చేసుకొని వారి జయంతి వేడుకలు నిర్వహించడం తెలుగు విభాగానికే వన్నె తెచ్చిందన్నారు.కొమర్రాజు లాంటి వ్యక్తి శక్తిగా మారి భాష కోసం ,సాహిత్యం కోసం ,చరిత్ర శోధన కోసం కృషిచేశారని వారు పద్నాలుగు భాషలలో పాండిత్యం సంపాదిం చడమే గాక శాసనాలను పరిశోధించి పరిష్కరించిన గొప్ప మేధావని కొనియాడారు. అటువంటి వ్యక్తి మన తెలుగు వాడుగా పుట్టడం మన అదృష్టమన్నారు. ఆయన ఎన్ని భాషలు నేర్చుకున్నా, ఎన్ని ప్రాంతాలలో ఉద్యోగాలు చేసినా మాతృభాష ను మరువలేదని ఆయన ఎన్నో రచనలు చేసి మాతృభాష కు ఎనలేని సేవ చేసి చిరస్మరణీయుడుగా మిగిలి పోయారన్నారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన కొమర్రాజు మనవడు ఆంధ్ర విశ్వకళాపరిషత్ రాజనీతి శాస్త్ర విశ్రాంతాచార్యులు ఆచార్య కొమర్రాజు రవి మాట్లాడుతూ తన తాత కేవలం భాష ,సాహిత్య , చరిత్ర పరిశోధనలకే పరిమితం కాలేదని స్త్రీ విద్య కోసం ,స్త్రీ స్వేచ్ఛ కోసం ,వితంతు పునర్వివాహాల కోసం ,దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన సంఘ సంస్కరణ దృక్పథం గల మహెూన్నత వ్యక్తి అని ఆయన మనవడుగా జన్మించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆయన ఏ పనైనా ఇతరులకు చెప్పటం కంటే చేసి చూపించిన దార్శనికుడన్నారు.

గౌరవ అతిథి ఆచార్య

(మిగతా 2లో)

# ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ఎప్పటికప్పుడు అనుసరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను కోరారు. గురువారం మధ్యాహ్నం అన్ని జిల్లాల డి.ఈ.ఓ.లు మరియు జిల్లా కలెక్టర్ లతో వర్చువల్ విధానంలో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాడిన 13 జిల్లాలకు ఈవియం గొడౌన్లు సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎంల సరఫరాను జూన్ నుండి ప్రారంభించి సెప్టెంబర్ మాసం నాటికి పూర్తిస్థాయిలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈవిఎం లపై సిబ్బందికి శిక్షణ చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. ఎపిక్ కార్డుల పంపిణీ, ఈ.ఆర్.ఓ నెట్ -2పై ప్రచారం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు కార్యక్రమానికి సంబంధించి కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్ల వివరాలతో పాటు తొలగించాల్సిన ఓటర్ల వివరాలను కూడా మరోమారు పరిశీలించి జాబితాను సరిచేయాలని చెప్పారు. జిల్లాల వారికి అప్పగించిన లక్ష్యాలను సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 25లోగా తదుపరి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, బాస్కర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎన్నికల సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై హైకోర్టు స్టే

ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై హైకోర్టు స్టే విధించింది. కృష్ణుడి రూపంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని ఇస్కాన్, యాదవ సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు విగ్రహం పెట్టొదని ఆదేశించింది. మంత్రి పువ్వాడ అజయ్ సహా పలువురు నిర్వాహకులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు సూచించింది. కాగా ఖమ్మం లకారం చెరువులో పూర్వ తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కృష్ణావతార 54 అడుగుల విగ్రహాన్ని ఆయన వందో జయంతి సందర్భంగా మే 28న ప్రారంభించదలచిన విషయం తెలిసిందే.

# బలభద్రపురంలో ఈ- స్టాంపింగ్ సర్వీస్



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం లో ఇ-స్టాంపింగ్ సర్వీస్ బలభద్రపురం లో గల కామన్ సర్వీస్ సెంటర్ (సుధీన్ షాపు) నందు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ప్రజల కొరకు మొదలుపెట్టిన ఈ సర్వీస్ ను ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని, సెలవు రోజుల్లో కూడా ఇ-స్టాంప్ పేపర్ లు అందుబాటులో ఉంటాయని, రిజిస్ట్రేషన్ లకి సంబంధించిన సొమ్మును కూడా ఇ-స్టాంపింగ్ విధానంలో సులభంగా చెల్లించవచ్చునని, బ్యాంక్ లకి సంబంధించి లోన్ ప్రాసెస్ ఫీజులను కూడా ఇ-స్టాంపింగ్ ద్వారా చెల్లించవచ్చునని, పది రూపాయల స్టాంపు పేపర్ నుండి లక్ష రూపాయిల స్టాంప్ వరకు అన్ని వేళల అందుబాటులో ఉంటుందని బలభద్రపురం కామన్ సర్వీస్ సెంటర్ కి చెందిన వ్యవస్థాపకులు సుధీన్ కుమార్ రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా మండల సబ్ రిజిష్టర్ కె.వి.ఎస్.కుమారి ని కలిసి ఇ-స్టాంప్ సేవల కొరకు చెప్పడం జరిగింది. స్టాంప్ పేపర్ ల కొరతను అధిగించేందుకు ప్రభుత్వం ఇ-స్టాంపింగ్ ప్రక్రియని ప్రారంభించిన విషయం విదితమే.

**ఇ స్టాంప్ పేపర్ అంటే ఏమిటి?**

ఈ-స్టాంప్ పేపర్ అనేది స్టాంప్ డ్యూటీని ఎలక్ట్రానిక్ పద్ధతిలో ప్రభుత్వానికి చెల్లించే ప్రక్రియ. వేగవంతమైన మరియు ఇబ్బంది లేని చెల్లింపు ప్రక్రియను నిర్ధారించడానికి ప్రభుత్వం సాంప్రదాయ కాగితం మరియు ఫ్రాంక్లిన్ స్టాంపింగ్ పద్ధతిని డిజిటల్ వ్యూహంతో భర్తీ చేసింది. స్టాంప్ డ్యూటీ చెల్లింపు సమయంలో జరిగే మోసాలు మరియు పొరపాట్లను తగ్గించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. స్టాక్ హెూల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, SHCIL ద్వారా అందించబడుతోంది. ప్రస్తుతం, ఈ సేవ భారతదేశంలోని 22 రాష్ట్రాల్లో అందుబాటులో ఉంది.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు డా కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు.



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం ఉదయం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా కృతికాశుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ తర జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జగనన్నకు చెబుదాం, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతి, లేఅవుట్ పనులు, జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనబీ రీ సర్వే, భూ హక్కు పత్రాల పంపిణీ, స్టోన్ ప్లాంటేషన్‌బీ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ, ఇతర భూ అంశాలుబీ స్పందన అర్జీల పరిష్కారం, వ్యవసాయ, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య శాఖలకు సంబంధించి అమలవుతున్న ప్రభుత్వ పథకాలు వైఎస్సార్ యంత్ర సేవా, జగనన్న పాలవెల్లువ వంటి ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు.

ఈ వీసీ అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణాలు పూర్తయిన జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు. త్వరలో సామూహిక గృహప్రవేశ ప్రారంభోత్సవాలకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి జిల్లాలో జరుగుతున్న సమగ్ర భూ సర్వేలో భాగంగా భూ సరిహద్దు రాళ్ల ప్రక్రియ, భూ హక్కు పత్రాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరు అధికారులకు సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులకు అవసరమైన మిగిలిన భూసేకరణ పనులు, వైఎస్సార్ యంత్ర సేవా, జగనన్న పాల వెల్లువ పథకాలకు లబ్ధిదారుల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టరు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, వ్యవసాయ జేడీ ఎన్. విజయ్ కుమార్, మత్స్య శాఖ అధికారి పీ.సత్యనారాయణ, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

# రోటరీ క్లబ్ విశాఖపట్నం సమ్మర్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంటరాక్ట్ క్లబ్ ఆఫ్ వీసీసీ సమ్మర్ క్యాంపు పోస్టర్ ను ఈ సాయంత్రం పితాపురం కాలనీ పార్క్ లో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మధు బొర్రా, రొటేరియన్ మోదంబికా ఆవిష్కరంచారు. వీసీసీ ఫౌండర్ డా. కె.రమాప్రభ మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు 3 రోజులు డావిన్సి ఇంటర్నేషనల్ స్కూల్, తిమ్మరాజుపేట (అనకాపల్లి జిల్లా) లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ క్యాంపు కి 8 వ తరగతి ఆ పైన వారు పాల్గొనవచ్చు అన్నారు. ఈ క్యాంపు ప్రధానంగా పిల్లల అభిరుచులకు, ఆలోచనలకు రూపం ఇవ్వడం కోసం, భావ వ్యక్తీకరణ, సమాజం, కుటుంబం పట్ల అవగాహన మరియు భాధ్యత తెలియ జేసే ఉద్దేశ్యంతో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహణ జరుగుతున్నది అన్నారు. ఇది మెదడుకు, శరీరానికి ఇది ఒక ఆట విడుపు. ఇతరులతో కలసి ఉండడం, స్నేహం చేయడం, గ్రూపు ఏక్టివిటీస్ ఉంటాయి. ఏమీ మాట్లాడకుండా, ఏ కష్ట సుఖాలు తెలియకుండా, పక్క వాడి గురించి పట్టించుకోకుండా వున్న పిల్లలు ఎదగవచ్చు గానీ ధైర్యవంతులైన యువతగా ఎదగలేరు. పిరికితనంగా భయపడుతూ లేదా లెక్క లేని తనంగా గడచిన బాల్యం బాలల భవిష్యత్ కు ప్రమాదకరం. గ్రామీణ వాతావరణంలో, కొండకర్ల ఆవలో బోటు ప్రయాణం తో ఈ క్యాంపు మరచిపోలేని అనుభవంగా మిగులుతుంది అన్నారు. తలిదండ్రులు తమ పిల్లలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర సమాచారం కోసం 8309812422, 9398970538 కాంటాక్ట్ చేయవచ్చు. ఈ కార్యక్రమంలో వీసీసీ సభ్యులు డేనిత్ శైలజ, నీలవేణి, మణి, నాగమణి, షర్మిల, ప్రవల్లిక, అంజలి పాల్గొన్నారు.

# జగన్ ను ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం చంద్రబాబుకు లేదు : జోగి

ఇళ్ల పట్టాలపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు అహంకారపూరితమని ఏపీ మంత్రి జోగి రమేశ్ గురువారం ధ్వజమెత్తారు. పేదల ఇళ్లను సమాధులని సంబోధించడం దుర్మార్గం అన్నారు. ఓట్లు వేయడానికి మాత్రమే పేదలు కావాలా? రాజధానిలో పేదలు ఉండవద్దా? అని ప్రశ్నించారు. చంద్రబాబును, టీడీపీని రాజకీయంగా పాతరేస్తారని హెచ్చరించారు. ఇళ్ల పట్టాలపై జగన్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించిందన్నారు. గురువారం ఆయన మీడియాతో బాబుపై విరుచుకుపడ్డారు.

**చంద్రబాబుకు సవాల్**

జగన్ మనసున్న ముఖ్యమంత్రి అనీ, అందుకే ఆయన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టారనీ అన్నారు. ఇంటి నిర్మాణం కోసం ఒక్కో సెంట్ భూమిని ఇస్తే అది సరిపోతుందా.. అక్కడ సమాధి కట్టుకోవాలని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. అక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదని, ముప్పై లక్షలమంది అక్కా చెల్లెళ్లకు ఇళ్లను కూడా నిర్మించి ఇస్తున్నట్లు చెప్పారు. 17005 జగనన్న కాలనీలు శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో తాను చంద్రబాబుకు ఓ సవాల్ చేస్తున్నానని, 1995 నుండి 2019 వరకు పాతికేళ్లలో చంద్రబాబు 14 ఏళ్లు ఏపీకి సీఎంగా ఉన్నాడని, అలాగే విభజిత ఏపీలో 2014 నుండి 2019 వరకు సీఎంగా ఉన్నారని, ఈ కాలంలో ఒక్క సెంట్ భూమిని పేదవారికి ఇచ్చాడేమో చెప్పాలని నిలదీశారు. పైగా తాము ఇస్తుంటే సమాధి కట్టుకోవడానికి కూడా సరిపోదని ఆయన నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలపై అక్కాచెల్లెళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఆయనను నిట్టనిలువునా సమాధి చేయబోతున్నారన్నారు.

**పేదల పట్ల ఇంత అహంకారమా?**

పేదవాళ్లను చూస్తే చంద్రబాబుకు ఇంత అహంకారమా అని మంత్రి ప్రశ్నించారు. అంతకుముందు మురికి వాడల్లో ఎవరు జీవిస్తారని సంబోధించారని, అలాగే ఎస్సీలలో ఎవరు పుట్టాలని అనుకుంటారని వ్యాఖ్యానించారని, బీసీల తోకలు కత్తిరిస్తానని వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఓట్లు వేయడానికి మాత్రమే ఎస్సీ, బీసీలు, ఎస్టీలు, మైనార్టీలు ఉన్నారా? అని మండిపడ్డారు. వీరి ఓట్లతోనే.... మా వర్గాల అక్కాచెల్లెళ్లతో ఓట్లతోనే గతంలో అధికారంలో ఉన్న నీకు, ఇప్పుడు వారికి ఇళ్లు ఇస్తే కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. ఆయనకు సెంటున్నర భూమి ఇవ్వడం చేతకాదని, కానీ ఈ రోజు జగన్ ఇస్తుంటే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**అమరావతిలో పేదలు ఉండవద్దా అని నిలదీత**

అమరావతి రాజధాని అయితే అక్కడ పేదవారు ఉండవద్దా అని ప్రశ్నించారు. బీసీలుగా, ఎస్సీలుగా, మైనార్టీలుగా మేం అక్కడ నివసించేందుకు అర్హులం కాదని చెబుతున్నారా అన్నారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని నిరుపేద అక్కాచెల్లెళ్లకు ఇళ్లు ఇవ్వాలని జగన్ శ్రీకారం చుడితే, సుప్రీం కోర్టు మెట్లు ఎక్కుతారా అని విమర్శించారు. పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న ఈ యుద్ధంలో.. పేదల పక్షాన నిలబడ్డ జగన్ నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం సమర్థించిందన్నారు. పేదల కోసం మేం ఇళ్లు కడుతుంటే, చంద్రబాబు మాత్రం పెత్తందారుల పక్షాన నిలబడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలోని పేదలందరూ చంద్రబాబును పాతరేస్తారని హెచ్చరించారు. టీడీపీని మరోసారి నిలువునా పాతిపెట్టేందుకు పేదవర్గాలు ఏకతాటిపై ఉన్నారని వ్యాఖ్యానించారు.

**జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేదు.. పవన్ పార్టీ పెట్టిందే బాబు కోసం**

జగన్ ను ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు. ఆయన చేతగాని, చవట, సన్నాసి అన్నారు. ఏరా బాబు చంద్రబాబు.. చవటసన్నాసి అంటూ మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ వంటి వీరుడ్ని, ధీశాలిని ఒంటరిగా ఎదుర్కోలేక పొత్తుల కోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారన్నారు. సీఎం పీఠం కోసం పొత్తు కోసం చూస్తున్నారన్నారు.

శుక్రవారం 19-05-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

పంచాంగం

**తిథి : బ. అమావాస్య రా. 08.27**

**నక్షత్రం : భరణి ఉ. 07.14 వ.**

**వర్జ్యం : సా. 07.22 ల 08.58 వ.**

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఇళ్ల నిర్మాణంపై జగన్ సమీక్ష : 3.7 లక్షల ఇళ్లు పూర్తి

ల్యాండ్ లెవలింగ్ పనులు చేశామన్న అధికారులు. సీఆర్డీయే ప్రాం తంలో ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంతో పాటుగా నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని సీఎం ఆదేశం. 5024 టిడ్కో ఇళ్లను అందించనున్న ప్రభుత్వం.

ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, సీసీఎల్‌ఏ సెక్రటరీ ఏ ఎండీ ఇంతియాజ్, ఏపి టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ లక్ష్మీషా, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీ జీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### జల్లికట్టుకు గ్రీన్ సిగ్నల్.. సుప్రీంకోర్టు

దీంతో జంతు హింస చట్టం పరిధి నుంచి జల్లికట్టుకు తొలగిస్తూ కేంద్రం 2016లో నోటిఫికేషన్ ఇచ్చింది. దీనికి అనుగుణంగా జల్లికట్టుకు అనుకూలంగా జంతు హింస చట్టానికి సవరణలు చేస్తూ 2017లో తమిళనాడు ప్రభుత్వం కొత్త చట్టం చేసింది. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను తాజాగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టేసింది.

మరోవైపు జల్లికట్టు తమిళనాడు ప్రతీక అని.. పోటీల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తామని కోర్టుకు తమిళనాడు ప్రభుత్వం లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించింది. సుప్రీం తీర్పుపై తమిళనాడు ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. ఇది చారిత్రాత్మక తీర్పు అని ఆ రాష్ట్ర న్యాయ మంత్రి ఎస్.రఘుపతి అన్నారు. జల్లికట్టులో జంతువులపై ఎలాంటి క్రూరత్వం ఉండదని చెప్పారు.

### టిడ్కో ఇళ్లకు ఋణాలపై బ్యాంకర్లతో కమిషనర్ భేటీ

ఈ నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని బ్యాంక్ అధికారులకు తెలియజేశారు. లబ్ధిదారులం దరూ పేదవారే కాబట్టి నిబంధనల పేరుతో బ్యాంకు ఋణాలు అలసత్వం ప్రదర్శించ కుండ సక్రమంగా ఋణాలు

మంజూరుకు సహకరించాలన్నారు. మిగిలిన ఫేస్-1లో నిర్మిస్తున్న టిడ్కో ఇండ్లకు జూన్ 15వ తేదీ లోపు ఋణాలు మంజూరు చేయాలని, ఫేస్-2లో నిర్మిస్తున్న ఇండ్లకు త్వరగా ఋణాలు మంజూరు చేయాలన్నారు. ఇవే కాకుండా జగనన్నతోడు, జగనన్న కాలనీలకు కూడా ఋణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులు వివరాల జాబితాలను జివిఎంసి అధికారులు బ్యాంకులకు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులందరు లబ్ధిదారులకు ఋణాలు మంజూరుకు సహకరిస్తామని కమీషనర్ కు హామీ ఇచ్చారు.

ఈ సమీక్ష సమావేశంలో జివిఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి.) పాపునాయుడు ఎపిడిలు, సిఒలు, టిడ్కో కార్యనిర్వాహక ఇంజనీరు, సెంట్రల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ తో పాటు ఇతర బ్యాంకుల లీడ్ మేనేజర్లు, రీజనల్ బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

### టిడ్కో ఇళ్లు మీ ఆస్తి... ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవద్దు: చంద్రబాబు

కట్టాం. డ్రైనేజి, అంగన్ వాడి సెంటర్ లు ఏర్పాటు చేశాం. ఆస్తి విలువ పెంచాలని చూశాం. గ్రానైట్ రాళ్లతో కిచెన్, వాష్ ఏరియా, ట్యాప్ లు ఉండేలా వసతులు కల్పించాం. మీ ఇంటికి ఏ రంగు వేసుకుంటారో అది మీ ఇష్టానికే వదిలేశాం.

మనం కట్టిన ఇళ్లకు రంగులు వేసుకుని జగన్ దిష్టిబొమ్మల్లా పెట్టాడు. అనాడు రూ.లక్షా 50 వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇచ్చాం. కేంద్రం రూ.లక్షా 50 వేలు ఇచ్చింది. ఈ రూ.3 లక్షలు కాకుండా సాధారణ మౌలిక సదుపాయాలకు నిధులు ఇచ్చాం. పిల్లలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్లు పెట్టాం.

ఈ సైకో సీఎం వచ్చి మంచి ఇళ్లు చెడగొట్టాడు. వన్ టైమ్ సెటిల్ మెంట్ అని దానికి కూడా డబ్బులు కట్టించుకున్నాడు. టిడ్కో ఇళ్లు మీ ఆస్తి... వదలి పెట్టొద్దు. ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క ఇంటికి కూడా ప్రణాళిక తయారు చేయలేకపోయాడు. నాలుగేళ్లలో 5 ఇళ్లు కట్టాడు.

జగన్ ఉండే ఇంటిలోనేమో వంద గదులు ఉండాలి. ఊరికో ప్యాలెస్ కావాలి. పేదవారికి మంచి ఇల్లు ఉండకూడదా?" అంటూ చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

### జగనన్న విద్యాదీవెనకు దరఖాస్తులకై ఆహ్వానం

రూ. 1 కోటి, ఏది తక్కువైతే అది మంజూరు చేయబడుతుంది.

కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.8.00 లక్షలకు మించకూడదు. మరియు నోటిఫికేషన్ ప్రచురణ తేదీ నాటికి గరిష్ట వయస్సు 35 సంవత్సరాలు మించకూడదు. ఆదాయ ధృవీకరణ పత్రం పథకం కోసం నిర్దేశించిన ఫార్మాట్‌లో ఉండాలి.

అభ్యర్థులు వెబ్ లింక్ ద్వారా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

https://jnanabhumi.ap.gov.in లో అందించబడింది. రసీదు దరఖాస్తులకు చివరి తేదీ జూన్ 10, 2023.

ఇతర వివరాలను వెబ్‌సైట్ https://jnanabhumi.ap.gov.in లో హెూస్ట్ చేసిన G.Os నుండి యాక్సెస్ చేయవచ్చు.

### తెలుగు భాష సాహిత్య, సాంస్కృతిక వికాసానికి దీపదారి - కొమర్రాజు

జి యోహాన్ బాబు మాట్లాడుతూ తెలుగు భాష,సాహిత్య,చరిత్ర పరిశోధనకు దీపదారి కొమర్రాజని,ఆయనొక నడుస్తున్న విజ్ఞాన సర్వస్వమని,14 భాషలలో విశేష పాండిత్యం కలిగిన కొమర్రాజు బహుభాషాకోవిదుడని, అనువాదకుడని, సాంస్కృతిక పరిరక్షకుడన్నారు. తొలి తెలుగు విజ్ఞాన సర్వస్వ రూపశిల్పి అని, దళితుల చదువుకోసం తానే అధ్యాపకుడిగా మారి చదువు చెప్పిన గొప్ప సంస్కర్త అన్నారు. ప్రధాన వక్త ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ కొమర్రాజు తెలుగు దేశంలో జన్మించి రెండు దశాబ్దాలు మహారాష్ట్రలో పనిచేసినా ఇటు తెలుగులోనూ అటు మరాఠీలోనూ విశేషపాండిత్యం సంపాదించి తెలుగు వారికే వన్నె తెచ్చిన క్రాంతిదర్శి అని, ఆయన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశోధన దృష్టితో విశ్లేషణ చేసేవారన్నారు.తెలుగు భాష ,సాహిత్య సాంస్కృతిక రంగాలకు సహాయసహకారాలందించిన మునగాల రాజా నాయని వెంకటరావు దగ్గర కొమర్రాజు దివానుగా పనిచేసే సమయంలో ఎన్నో శాసనాలను పరిష్కరించటానికి ప్రయత్నించారని, మల్లంపల్లి సోమశేఖరశర్మ,అయ్యదేవర కాళేశ్వరరావు,గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి శిష్యులను ఉద్దండులుగా తీర్చిదిద్దిన ఘనాపాటి కొమర్రాజన్నారు.ఆంగ్ల పారిభాషిక పదజాలాన్ని తెలుగులోకి మార్చి తెలుగు పదాలుగా స్థిరీకరణ చేసిన వ్యక్తని ఉదాహరణకు ఆంగ్లంలో యూనివర్శిటీ అనే ఆంగ్ల పదానికి విశ్వవిద్యాలయమని,విశ్వకళాపరిషత్ అని సిద్ధాంతీకరించిన మార్గదర్శకులన్నారు.ఆయన చిన్న వయస్సులో చనిపోవటం మన దురదృష్టమని ఆయనే బ్రతికుంటే నా కంటే ముందే ఆంధ్ర విశ్వకళాపరిషత్ కు ఉపకులపతి అయ్యుండేవారని ఆంధ్రవిశ్వకళాపరిషత్ మొదట ఉపకులపతి డా కట్టమంచి రామలింగారెడ్డి కొమర్రాజు గూర్చి వివరించారంటే కొమర్రాజు గొప్పతనమేంటో, ఆయన వ్యక్తిత్వమేంటో అర్థమవుతుందన్నారు.సంస్కృతం లోను ఆంగ్లం లోను ఉన్న శాస్త్ర విజ్ఞానాన్ని బైటకు తీసుకురావటానికి కంకణం కట్టుకున్న మహాజ్ఞాని కొమర్రాజని ,ఔరంగజేబు తన గురువుకు రాసిన ఉత్తరాన్ని కొమర్రాజు అనువాదం చేసారని అటువంటి అసాధారణ ప్రజ్ఞ ,పాండిత్యం ఆయన సొంతమన్నారు.అటువంటి మహనీయుని స్మరించుకోవడం జాతి ఔన్నత్యాన్ని పునర్నిర్మించుకోవటమేన్నారు. సభలో పరిశోధక విద్యార్థుల వ్యాసావళి తో రూపొందిన ఆంధ్ర సాహితి త్రైమాసిక మాసపత్రికను ఆవిష్కరించారు.సభ లో కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.కొమర్రాజు విగ్రహాన్ని మునగాలలో నెలకొల్పాలని,ఆంధ్ర ప్రదేశ్ లో ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి కొమర్రాజు పేరు పెట్టాలని,హైద్రాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం లో ఉన్న కొమర్రాజు విజ్ఞాన సర్వస్వ పీఠాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్ లో ఏర్పాటు చేయాలని ఆయన వర్ధంతి ని శతవర్ధంతి గా ప్రభుత్వమే చేయాలని ప్రతిపాదించారు.

ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అయ్యగారి సీతారత్నం ,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి, డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,డా యల్ గిరీష్ కుమార్,పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వి-శాఖ సమాచారమ్

శుక్రవారం 19-05-2023


## పన్నుల ఎగవేత

పన్నుల వసూళ్లు పెరుగుతుంటే అధికారులు, మంత్రులు సంబరపడిపోతున్నారు. పన్ను చెల్లించడం అనే విషయాన్ని పౌరులు బాధ్యతగా స్వీకరించినప్పుడే దేశం ఆర్థికంగా నిలదొక్కుకో గలుగుతుంది. గడచిన 70 ఏళ్లలో పన్ను ఎగవేత అనేది సామాన్య మానవులలో కూడా ఒక తేలికపాటి విషయంగా భావించబడుతోంది. దీనికి తోడు కొన్ని సంస్థలు సేవ్ ట్యాక్స్ అంటూ ప్రకటనలు ఇవ్వడం, వివిధ పథకాల ద్వారా ఇస్తున్న మినహాయింపులను ప్రోత్సాహకాలుగా కాకుండా పన్ను ఆదా విధానాలుగా గుర్తించడం బాధాకరమైన విషయం. పన్ను తగ్గింపు అనే విషయం కొన్ని రంగాలలో ప్రోత్సాహం కల్పించడానికేననే విషయం చెల్లింపుదారులకు, ఇతర రంగాల వారికి అర్థంకాకపోవడం కూడా విచారకరం.

స్థానిక పన్నులు, ఆదాయపు పన్ను అనే వనరుల ద్వారానే ప్రభుత్వాలు నడుస్తాయనే ఆలోచన ప్రజలందరికీ ఉండాలి. ఏ రకంగా పన్ను ఎగవేద్దామా ?, ప్రజాధనాన్ని ఎలా మింగేద్దామా ? అనే ఆలోచనలు ధనికుల నుండి పేదల వరకు ఒకే మార్గంలో పొడచూపుతున్నాయి. అనేక రంగాలలో ఆదాయపు పన్ను ఎగవేస్తున్న వారు చాలామందే ఉన్నారు. లంచాలకు ఎలాగూ పన్ను ఉండదు గానీ తీసుకున్న కోట్లాది రూపాయల లంచాలను ఎక్కడ దాస్తున్నారు, ఏ రూపంలోకి మారుస్తున్నారు, అనే విషయంలో ఆదాయపు పన్ను శాఖాధికారులు శత విధాలా ప్రయత్నిస్తున్నా తగినంత స్థాయిలో ఫలితాలు ఉండటం లేదు. కాయకష్టం చేసి జీవించే అసంఘటిత కార్మిక రంగానికి చెందిన వ్యక్తులు కూడా నేడు రోజుకు 2వేలకు పైగా సంపాదిస్తున్నారు. బహుశా వీరిని దృష్టిలో ఉంచుకునే కాబోలు ఆదాయపు పన్ను పరిధిని కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం భారీగా పెంచింది. చిరువ్యాపారులు, కళాశీలు, భవన నిర్మాణ రంగ మేస్త్రీలు, సాంకేతికంగా చిల్లర పనులు చేసేవారు కూడా నెలకు 70వేల నుండి లక్షకు పైగా సంపాదిస్తున్నారు. విశాఖపట్నం వంటి తృతీయ శ్రేణి నగరాలలోనే ఇలా ఉంటే, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లో వీరి సంపాదన ఏ మేరకు ఉంటుందో ఊహించుకోవచ్చు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు కూడా ఇళ్ల మరమ్మత్తులు, ఇతరత్రా పనులు చేసి నెలకు లక్షకు పైగా సంపాదిస్తున్నారు. ఇళ్లు అద్దెకు ఇచ్చిన వారు లెక్కల్లో చూపకుండా ఏటా అనేక లక్షలు ఆదాయం పొందుతున్నారు. ఇక వర్తకులలోనూ, వృత్తి నిపుణులలోనూ ఆదాయాలు లెక్కకు మిక్కిలిగా వస్తున్నా వారెవరూ న్యాయంగా పన్నులు చెల్లించడం లేదు.

మున్సిపాలిటీలకు ఆయా భవనాల వ్యవహారాల ప్రకారం పన్ను వసూలు చేసే విధానం ఉంది. కానీ ఆ విధానాన్ని అమలు చేయని కారణంగా కోట్లలో ఆదాయం నష్టపోతున్నారు. గృహ వినియోగానికి అనుమతులు తీసుకొని వాణిజ్య పరంగా వాటిని వినియోగిస్తున్న వ్యక్తులు వేలల్లోనే ఉంటారు. వీరంతా పన్ను ఎగవేతదారులుగానే గుర్తింపబడాలి. హోటళ్లు, ప్రదర్శనశాలలు, కళ్యాణ మండపములలో జరుగుతున్న వ్యాపారం లెక్కలలోకి రావడం లేదు. ఇక్కడ భారీ స్థాయిలో పన్ను ఎగవేతకు గురి అవుతోంది. జీఎస్టీ వెసులు బాటును వినియోగించుకొని చాలామంది తమ వ్యాపార పరిధిని కుదింపచేసుకొని కోట్లాది రూపాయల పన్ను ఎగవేతకు కారకులవుతున్నారు. అనేక రిసార్టులలో వసూలు చేస్తున్న వివిధ రకాల ఛార్జీలకు పన్ను విధిస్తున్నారు గాని వాటిని ప్రభుత్వానికి చెల్లిస్తున్న దాఖలాలు లేవు.

పన్ను విధానాలపై విస్తృతమైన చర్చలు, పరిశోధనలు చేపట్టవలసిన అవశ్యకత ఉంది. పన్నులు చెల్లించడం తమ ప్రాథమిక బాధ్యతగా పౌరులు గుర్తించేలా తగిన ప్రచారం నిర్వహించాలి. అధికారులు రాజకీయ నాయకులకు భయపడి, ప్రజలకు ద్రోహం చేయకూడదు. నగర పాలక సంస్థలకు పుష్కలమైన ఆదాయ వనరులు ఉన్నప్పుడే అవి ప్రజలకు మరెన్నో సౌకర్యాలు కల్పించగలుగుతాయి. పన్ను ఎగవేతదారులను గుర్తించి వారిపై ఫిర్యాదు చేసిన వారికి బహుమతులు ఇచ్చే కార్యక్రమం ఆదాయపు పన్ను శాఖ నిర్వహిస్తోంది. కానీ దీనికి ప్రచారం లేని కారణంగా తగిన ఆదరణ లభించడం లేదు.

## పేద ప్రజలకు ఇచ్చే ఇళ్ళ స్థలాలను స్మశానంతో పోల్చటం హేయకరం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఉన్నారనీ,నవరత్నాలు పథకం ద్వారా ప్రతీ పేదవారికి సొంత ఆస్తిని సమకూర్చుతుంటే తట్టుకోలేని లోకేష్, చంద్రబాబు అవాకులు,చెవాకులు పేలుతున్నారనీ వైసిపి మహిళా రీజనల్ కన్వీనర్, రాష్ట్ర సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్ డైరక్టర్ జమ్మలమడక నాగమణి మండిపడ్డారు.రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా కొత్త గ్రామాలు రూపుదిద్దుకుంటున్నాయనీ, అలాంటి పథకాన్ని స్మశానంతో పోల్చటం చూస్తుంటే లోకేష్ అజ్ఞానం భహిర్గతం అవుతుందని అన్నారు..చంద్రబు హాయంలో ఒక ఇచ్చిన పరిస్థితి లేదనీ నేడు లక్షల లబ్ధిదారులకు ఇళ్ళు నిర్మించటమే కాకుండా అక్కడ మౌళిక సదుపాయాలు సైతం కల్పించటం జరుగుతుందన్నారు.కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితిలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదనీ,కోవిడ్ సయయంలో స్కూల్స్ లేకపోయినా అమ్మఒడి లాంటి పథకం,ఉచిత బియ్యం వైసిపి ప్రభుత్వం ఇచ్చిందనీ గుర్తు చేసారు.. సంక్షేమ పథకం లబ్ధిదారుడికి చేరితే కనీస కష్టమైనా తీరుతుందనీ జగన్మోరెడ్డి ఆలోచన అని,కానీ చంద్రబాబు,లోకేష్ కోవిడ్ సమయంలో హైదరాబాద్ పోయారనీ ఎద్దేవా చేసారు.ఈ రాష్ట్రంలో బీదవారు,ధనికులు,కాపలనీ,దళితులు సైతం సమానహోదా పొందాలనీ నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి జగన్ అని ,యస్ సి లలో ఎవరైనా పుట్టాలనుకుంటారా అని హేళనగా మాట్లాడిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు..తండ్రి కొడకులకు ఈ రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం 23సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారనీ వచ్చే ఎన్నికల్లో కనీసం రెండైనా గెలవగలరా అని దుయ్యబట్టారు..పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల విషయంలో నోరు జారితే బాగోదనీ హితవు పలికారు..రాజకీయాలు కావలంటే ఎలా చేసుకోవచ్చుననీ,పేద ప్రజల సంక్షేమాన్ని రాజకీయం చేయాలనుకోవటం దురదృష్టకరమని అన్నారు.

## చంద్రబాబు పర్యటన బీసీ సోదరులు విజయవంతం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న అనకాపల్లి వస్తున్న సందర్భంగా చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు బీసీ కుటుంబ సభ్యులను కోరారు. శుక్రవారం సాయంత్రం అనకాపల్లిలో జరుగు ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నెహ్రూ చౌక్ జంక్షన్ ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభను చంద్రబాబు రోడ్ షోను బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు సామాగ్రి పంపిణీ చేసిన కార్పొరేటర్ సునీత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ 82 వ వార్డు వుడ్ పేట పాఠశాలలో గురువారం పారిశుధ్య కార్మికులకు సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. 82 వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు వీటిని పారిశుధ్య కార్మికులకు అందజేశారు. కార్మికులకు ఏడాదికి సరిపడా కొబ్బరినూనె, సబ్బులు, సానిటరీ సామాన్లను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కరోనా సమయంలో అత్యుత్తమ సేవలందించి కరోనా వారియర్స్ గా నిలిచిన పారిశుధ్య కార్మికులకు అనకాపల్లి బ్రహ్మకుమారిల సంస్థ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం జరిగింది. వీరిని బ్రహ్మకుమారి లు సత్కరించి జ్ఞాపకాలు బహుకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత జానకిరామరాజు మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు అత్యంత సేవలందించి ఎందరో ప్రాణాలు కాపాడారని కొనియాడారు. సేవల్లో భాగంగా కొందరు పారిశుధ్య కార్మికులు కూడా మరణించిన దురదృష్టకర సంఘటనలు కూడా జరిగాయన్నారు.

ఈ కార్యక్రమం లో జీవీయంసీ అనకాపల్లి జోన్ పారిశుధ్య విభాగం అధికారి రవి కుమార్, ఎర్రం శెట్టి శ్రీను వెంకట అప్పారావు, డొంక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

## శస్త్ర చికిత్స చేయించుకున్న పాత్రికేయునికి టిడిపి నేత జ్యోతుల పరామర్శ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి శస్త్ర చికిత్స పొందుతున్న పాత్రికేయుడు సప్ప శ్రీనివాస్ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స నిమిత్తం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న సిద్ధార్థ ఆసుపత్రిలో శ్రీనివాస్ చేరారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి కాలి విరిగి పోయిందని శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. దీంతో శ్రీనివాస్కు బుధవారం ఆస్పత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడని కాకినాడ నగరానికి చెందిన పాత్రికేయుడు గుండు శ్రీనివాసరావు గురువారం టిడిపి కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో జ్యోతుల నవీన్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నవీన్ చికిత్స పొందుతున్న ఆసుపత్రి చేరుకొని పరామర్శించారు. అక్కడ వార్డులో ఉన్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో ప్రమాదం ఎలా జరిగిందని ఆరా తీశారు.

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తమ కార్యకర్తల మాదిరిగానే పాత్రికేయ మిత్రులను గౌరవంతో కూడిన ప్రత్యేక స్థానం వారికి తమ టిడిపి ఇస్తుందని గుర్తు చేశారు. ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్ను ఓదార్చారు. తన వంతు సాయంను అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్కు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. నవీన్ వెంట టీడీపీ నాయకులు కోర్పు సాయి తేజ, బుర్రి సత్యనారాయణ, తూము కుమార్, అఖిల్ తదితరులు ఉన్నారు.

## ప్రజా ఉద్యమాలపై పోలీసు నిర్బంధం ఆపాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిఐటీయు ప్రజాతంత్రముగా కార్మికులు, ప్రజలు హక్కుల కోసం పోరాడే నిజాయితీ మరియు చిత్తశుద్ధి కల్గిన సంస్థ. ఎటువంటి చట్ట వ్యతిరేకమైన అవినీతికరమైన, ద్రోహపూరితమైన చర్యలకు పాల్పడదు. ఇటువంటి సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మిక నాయకులపైన, కార్యకర్తలపైన కొంత మంది పోలీసు అధికారులు అక్రమ కేసులు బనాయించి, ఎంఆర్ఓ గారి వద్దకు తీసుకువెళ్ళి లక్ష రూ.లకు బ్యెండ్ఓవర్ కేసులు బనాయిస్తున్నారు. ఇది అన్యాయమైనదని, రాజ్యాంగం మరియు సహజ న్యాయసూత్రాలకు భిన్నమైనదని తమకు విన్నవించుకుంటున్నాం. ఈ విషయంపై తమరు జోక్యం చేసుకోవాలని మనవి చేస్తున్నాం.

"విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు" 32 యువకులు ప్రాణ బలిదానంతో నిర్మించిన బడిన స్టీల్ప్లాంట్ రక్షణ కొరకు

తేది:03-05-2023న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన గళం వినిపిస్తే విశాఖలో 24మంది కార్యకర్తల మీద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేసులు బనాయించారు.

తేది : 24-04-2023న స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గార్కి మిడ్డేమిల్ ఉద్యోగులు యొక్క సమస్యను విన్నవించుకోవడానికి ప్రతినిధి వర్గం వెళ్ళటం జరిగింది. వారి యొక్క ప్రధాన సమస్య అతి తక్కువ వేతనం 3,000/-రూ.లు జీతం ఇస్తున్నారు. ఈ జీతం నుండే 1,200/- రూ.లు గ్యాస్ కొని బడి పిల్లలకు వంట చేసి పెట్టాలి. ఈ విషయానే కలెక్టర్ గార్కి మొర పెట్టుకోవడానికి మేము బ్రతకలేకపోతున్నామని చెప్పటానికి వెళ్ళడం జరిగింది. దీనిపైన 4గురు నాయకులు, కార్యకర్తలపైన కేసులు పెట్టారు. కలెక్టర్గారి దగ్గరకి పోలీసులే ఎస్కార్ట్ ఇచ్చి కలెక్టర్ గార్కి విజ్ఞాపన పత్రం ఇప్పించారు. సిసి కెమోరాలో చూసినా అర్థమౌతుంది.

క్లాప్ డ్రైవర్స్(మున్సిపల్కార్మికులు) ఊరిలో వున్న చెత్తను తరలిస్తారు. నెలకు 12,750/- రూ.లు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జివో ఎంఎస్-7 ప్రకారం 18,500/- వీరికి ఇవ్వాలి. దీనిపైన యూనియన్గా లేబర్ కమిషనర్ గారికి లేఖ ఇచ్చి తగు ఆదేశాలు జారీ చేయమని కోరాం. లేబర్ కమీషనర్ గారు తేది : 20-02-2023న క్లాప్ డ్రైవర్స్కు జీతాలు గవర్నమెంట్ జివో ప్రకారం అమలు చేయాలని ప్రిన్సిపల్ ఎంప్లాయర్ మున్సిపల్ కమీషనర్ గారికి మరియు కాంట్రాక్టర్కి డైరెక్షన్ ఇస్తూ ఎటువంటి వివక్షత లేకుండా మరియు ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ఆదేశించారు. అదే విధంగా సమస్య పరిష్కారం కానిచో లేబర్ ఆఫీస్కి రమ్మని సిఐటియు యూనియన్ని తేది. 31-03-2023న ఆదేశించారు. ఆ సలహా ప్రకారం తేది. 12-05-2023న యూనియన్ నాయకులు లేబర్ ఆఫీస్కి వెళ్ళారు. అంతే తప్ప శ్రీ జెసిఎల్గారి అనుమతి లేకుండా వెళ్ళలేదు. ఆ రోజు పోలీసులు యూనియన్ నాయకులను నిరోధించలేదు. పోలీసులే దగ్గర వుండి గౌ? జెసిఎల్ గారి దగ్గరకు తీసుకువెళ్ళారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. 4 రోజుల తరువాత తేది. 16-05-2023న పోలీసులు సుమారు 30మందిపైన అన్యాయంగా కేసులు బనాయించారు. మరుసటి రోజు మేము జివియంసి వద్ద ధర్నా చేస్తుంటే ఇద్దరికి నోటీసులు ఇచ్చారు. సుమారు 49మందిపైన కేసులు బనాయించారు. బ్యెండ్ఓవర్ కేసులు పెట్టారు. గతంలో ఎప్పుడు కూడా ఇటువంటి కేసులు బనాయించలేదు.

ముఖ్యమంత్రిగారు వైజాగ్ వచ్చినప్పుడు సిఐటియు ఎటువంటి పిలుపులు ఇవ్వనప్పటికీ ముందుస్తు అరెస్టులు మరియు గృహ నిర్బంధం చేస్తున్నారు. నాయకుల ఇళ్ళలకు రాత్రులు వెళ్ళి కానిస్టేబుల్స్ ఇళ్ళలో కూర్చొంటున్నారు. ఈ విధంగా సిఐటియు సంస్థ నాయకులుపైన కొంత మంది పోలీసు అధికారులు అన్యాయంగా చట్ట వ్యతిరేకంగా చర్యలకు పాల్పడుతున్నారు. తమరు ఈ విషయాలపై తగు విచారణ జరపాలని కోరుతున్నాం. విశాఖపట్నం శాంతియుత వాతావరణం కలసి మెలిసి జీవించే ప్రాంతం కార్మిక హక్కులు, ప్రజల హక్కుల కోసం నిరంతం కృషి చేసే వాళ్ళం. గత 3 సం.రాల నుండి స్టీల్ప్లాంట్ ఉద్యమం నడుపుతున్నామంటే ఎంత ప్రశాంతంగా జరుగుతున్నదో తమకు తెలుసు. తమరు వాస్తవ పరిస్థితి ఆలోచించి మా నాయకులు, కార్యకర్తలపై మోపిన కేసులను ఉపసంహరించాలని కోరారు.

## మత్స్యకారులు 531రోజుల నుండి శాంతియుత ధర్నా



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** న్యాయం జరిగే వరకూ పోరాడుతామని మత్స్యకారులు స్పష్టం చేశారు.హెటిరోడ్రగ్స్ ముందుల పైపు లైన్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న మహా శాంతియుత ధర్నా నేటికి 531 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈరోజు మత్స్యకారులు ఆకులు కట్టుకుని నిరసన తెలిపారు, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో CPM జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, CITU జిల్లా కమిటీ సభ్యులు ఎం.నానాజీ, నాయకులు గోసల సోమేశ్వరరావు,చేపలు సోమేష్,మైలపల్లి దాత్రాజు,మైలపల్లి నరేష్,మైలపల్లి బాపూజీ,పిక్కి రాజు,వాసు పిల్లి నూకతాత,చోడిపల్లిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పటిక బెల్లంలో మూడవవంతు

### అరుణాచల ఆలయంలో యదార్థం

ఒకసారి అరుణాచల ఆలయ ప్రాంగణం లో ఇద్దరు పిల్లలు ఆడుకుంటుండగా వారి దృష్టి అరుణాచలుని సన్నిధి లోని హుండీపై పడింది.

ఆ పిల్ల లిద్దరు హుండీ లోని పైసల్ని ఎవరూ లేనపుడు సన్నని రేకుతో లాగి తీయటం ప్రారంభించారు.

అందులో ఒకడు " ఒరేయ్ ఎవరన్నా చూస్తున్నారేమో - చూడరా అన్నాడు ఇంకొకడితో.

రెండవవాడు చుట్టూ చూసి.... అరుణాచలుడు ఇంతేసి గుడ్లు ఏసుకొని చూస్తున్నాడురా అన్నాడు.

ఇద్దరు అరుణాచలుని కి ఎదురుగా నిలబడి మా దొంగ తనం బయట పడకుండా చూచే బాధ్యత నీదే, అందుకు పటిక బెల్లం లో మూడవ వంతు నీకిస్తాము, ముగ్గురం సమానంగా తీసుకుందాం, ఇది మన ఓడంబడిక ( అగ్రిమెంట్ ) అన్నారు.

ఇలా ప్రతీ రోజు పటిక బెల్లం అరుణాచలునికి పెడుతున్నారు, ఆశ్చర్యం గా శివుని ముందు పెడుతున్న పటిక బెల్లం మాయమవుతోంది.

ఒకరోజు ఆలయ పూజారి ఇద్దరు దొంగల్ని పట్టుకొని ఆలయ అధికారి కి అప్పగించాడు, వీళ్లిద్దరు ఎనిమిదేళ్ల పసి కాయలు, వీళ్ళను ఎలా శిక్షించాలి అని, అరేయ్ పిల్లలు మీరు ఇద్దరు అంతరాలయం లో 108 ప్రదక్షిణలు చేయండి అని, ఇదేమీ శిక్ష అన్నాడు.

పిల్లలు ఇద్దరు ప్రదక్షిణాలు చేయడం ప్రారంభించారు, ఆలయ పూజారి, అధికారి దూరంగా కూర్చొని పిల్లల ప్రదక్షిణాలు చూస్తున్నారు వినోదంగా. ఇంతలో పూజారి , అధికారి ఒక్కసారిగా తృల్లి పడ్డారు, పరిశీలించి పిల్లల్ని మళ్ళొకసారి చూసారు, ఆ ఇద్దరి పిల్లతో పాటు, మూడవ పిల్లవాడు ప్రదక్షిణ చేయడం చూసారు, మూడవ పిల్లవాడు మెరిసిపోతున్నాడు మళ్ళీ మాయమవుతున్నాడు మాటిమాటికీ. ఇది గమనించి అధికారి మెల్లగా పిల్లల్ని సమీపించి మూడవ పిల్లవాడిని గట్టిగా వాటేసుకున్నాడు. అద్భుతం!!

మూడవ పిల్లవాడు కాంతిరేఖ గా మారి, గార్బాలయం లోకి వెళ్లి మాయమై పోయాడు.

అరుణాచళేశ్వరుడు దొంగ పటిక బెల్లం మూడవ వంతు తిన్నాడు కదా, అందుకని పరమేశ్వరుడు వారితో ప్రదక్షిణ చేస్తున్నాడన్నమాట.

ఆ అధికారి పిల్లల్ని బుజ్జగిస్తూ " అసలేం జరిగింది " అని అడిగాడు. పిల్లలు అరుణాచళేశ్వరుని వాటా గురించి చెప్పారు. అది విని వారు ఆశ్చర్యం, ఆనందం లో మునిగిపోయారు.

సాక్షాత్తు అరుణాచళేశ్వరుడు కూడా వారితో వాటా పంచు కున్నందుకు శిక్ష అనుభవించాడన్నా మాట. ఆలయం లో సాక్షాత్తు అరుణాచళేశ్వరుడు ఉన్నాడు అంటానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలి.

నిష్కల్మష ప్రేమకు, నిర్మల భక్తి కి అరుణాచళేశ్వరుడు ఎపుడూ బందియే !! అరుణా చలుడు కాంతి రూపం లో ఉంటాడని, అది అగ్ని లింగం అని శాస్త్రవచనం. ఆ పరిసర ప్రాంతాలలో మరియు కొ0డపైన అరుణాచలుడు కాంతి రూపం లో, కాంతి స్తంభం (bheem of light) రూపం లో భక్తులని అనుగ్రహించిన సంఘటనలు అనేకం .

అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచల శివ అరుణాచలా.

# బరువు తగ్గడానికి ఓట్స్ ఇలా తినాలి



బ్రౌన్ రైస్‌ను చాలా మంది వైట్ రైస్‌కు ప్రత్యామ్నాయంగా తింటుంటారు. ఇందులో ఫైబర్, ప్రోటీన్, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. బరువు తగ్గడానికి, ఆరోగ్యకరమైన బరువు మెయింటైన్ చేయడానికి ప్రయత్నించే వారికి బ్రౌన్ రైస్ ఉత్తమమైన ఎంపిక.

బరువు తగ్గడానికి బ్రౌన్ రైస్ తీసుకోవడానికి చాలా మార్గాలున్నాయి.

బ్రౌన్ రైస్ ఎలా తినాలంటే?: నీటిలో, పులుసులో ఉడికించాలి: బ్రౌన్ రైస్‌ను నీటిలో ఉడికించుకుని తినాలి. ఇందులో నూనె, నెయ్యి లాంటివి వేయకూడదు. అలాగే చికెన్, మటన్, ఫిష్ బోన్స్ ఉడికించిన నీటి(బ్రాత్)లో బ్రౌన్ రైస్ ఉడికించుకుని తినవచ్చు.

కూరగాయలు, లీన్ ప్రోటీన్: బ్రౌన్ రైస్ తో పాటు తాజా కూరగాయలు, లీన్ ప్రోటీన్లు తినాలి. వీటి వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది.

సలాడ్‌లు, సూప్‌లు, స్టైర్-ఫ్రైస్: బ్రౌన్ రైస్ తో పాటు సలాడ్లు, సూప్‌లు, స్టైర్ ఫ్రైస్ తినడం వల్ల శరీరానికి ఫైబర్ పుష్కలంగా అందుతుంది. అలాగే వివిధ పోషకాలు శరీరానికి అందుతాయి.

బ్రౌన్ రైస్ కేక్‌లు: బ్రౌన్ రైస్‌తో తయారు చేసిన కేక్ లలో తక్కువ కేలరీలు, ఫైబర్ అధికంగా ఉంటుంది. లంచ్‌కు, డిన్నర్‌కు మధ్యలో ఆకలిగా అనిపిస్తే వీటిని తినడం ద్వారా ఆకలి తగ్గుతుంది.

బరువు తగ్గడానికి బ్రౌన్ రైస్ బెనిఫిట్స్:

ఫైబర్: బ్రౌన్ రైస్‌లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. బ్రౌన్ రైస్ తిన్న తర్వాత కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. ఎక్కువ సమయం పాటు ఆకలి వేయకుండా ఉంటుంది. దీని వల్ల తక్కువ తింటారు. తక్కువ కేలరీలు శరీరానికి అందుతాయి.

గ్లైసెమిక్ ఇండెక్స్: బ్రౌన్ రైస్ యొక్క గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. బ్రౌన్ రైస్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. ఇది ఆకలి కోరికలను తగ్గిస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది.

అధిక పోషకాలు: బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం, సెలీనియం, మాంగనీస్ తో సహా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలతో ఆరోగ్యంగా ఉండొచ్చు.

బరువు తగ్గాలనుకునే వారు తినే ఆహారంలో బ్రౌన్ రైస్ చేర్చుకోవడం మంచి ఎంపిక. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. బరువు తగ్గడానికి వైట్ రైస్‌ను బ్రౌన్ రైస్‌తో భర్తీ చేసుకోవచ్చు. బ్రౌన్ రైస్‌తో పాటు లీన్ ప్రోటీన్, కూరగాయలు కలిపి తినడం ద్వారా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీని వల్ల తక్కువ ఆకలి వేస్తుంది.

# వేసవిలో కళ్లు పొడిబారిపోతున్నాయా



ఎండలు దంచికొడుతున్నాయి. రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. తీవ్రమైన వేడిమికి తట్టుకోలేక నీడ పట్టునే ఉంటున్నారు. అయితే వేసవి కాలంలో కంటి సమస్యలు కూడా తీవ్రంగా ఇబ్బంది పెడతాయి.

సూర్యుని అతినీలలోహిత(యూవీ) కిరణాలు కంటి శుక్లం, మాక్యులర్ డీజనరేషన్, అంధత్వం వంటి సమస్యలను తెచ్చిపెడతాయి. ఎండాకాలంలో కళ్లు పొడిబారి చికాకుగా, అసౌకర్యంగా అనిపిస్తుంది. వేసవిలో తలెత్తే కంటి సమస్యలు, వాటిని ఎలా నివారించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

కంటి శుక్లాలు: కంటిలోని కటకం మేఘావృతమై కంటి చూపును కష్టతరంచేస్తుంది. కంటి శుక్లాలు వృద్ధుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అయితే వేసవిలో అతినీలలోహిత కిరణాలకు గురికావడం వల్ల సమస్య తలెత్తుతుంది.

మాక్యులర్ డీజెనరేషన్: కాంతిని గ్రహించే కంటి భాగమైన రెటీనా దెబ్బతినడాన్ని మాక్యులర్ డీజెనరేషన్ అంటారు. ఈ సమస్యల వల్ల కంటి చూపు అస్పష్టంగా మారుతుంది. బ్లైండ్ స్పాట్స్ ఏర్పడతాయి. కొంత మందిలో పూర్తిగా కంటి చూపు పోతుంది.

కళ్లు పొడిబారడం: వేసవికాలంలో ఎండ వేడిమికి కంటిలోని నీరు ఆవిరై పోతుంది. దీని వల్ల కళ్లు మంట పుడతాయి. ఎరుపు రంగులోకి మారతాయి. చికాకు పెడతాయి.

అలెర్జీ కండ్లకలక: అలెర్జీ వల్ల కండ్లకలక వస్తుంది. వేసవికాలంలో వీచే పొడి గాలుల వల్ల గాలిలోని పుప్పొడి, దుమ్ము, పెంపుడు జంతువుల జుట్టు వంటివి కంటిలో పడినప్పుడు అలెర్జీ వచ్చి కండ్లకలక వస్తుంది.

ఈత- కంటి ఇన్ఫెక్షన్లు: ఎండాకాలంలో ఈతకు వెళ్లడం చాలా సరదాగా ఉంటుంది. అయితే నీటిలో బ్యాక్టీరియా, వైరస్ ల వల్ల కంటి ఇన్ఫెక్షన్లు రావొచ్చు. వీటి వల్ల కళ్లు ఎర్రబడతాయి, దురదగా ఉంటాయి, నొప్పి వస్తుంది.

వేసవిలో కంటి సమస్యలను నివారించడం ఎలా? సన్‌గ్లాసెస్ ధరించాలి: వంద శాతం యూవీ కిరణాలను నిరోధించే సన్‌గ్లాసెస్ సూర్యుడి కిరణాల నుండి కళ్లను రక్షిస్తాయి. UV400 లేబుల్ ఉన్న సన్‌గ్లాసెస్ ఎంచుకోవడం మంచిది.

ఎండలో బయటకు వెళ్లొద్దు: ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండేందుకు ప్రయత్నించాలి. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సిన పని ఏర్పడితే 20-30 నిమిషాలకొకసారి నీడలోకి వచ్చే ప్రయత్నం చేయాలి. కళ్లు మూసుకోవడం, కర్చీఫ్ అడ్డుగా పెట్టుకోవడం వంటివి చేయాలి.

హైడ్రేటెడ్‌గా ఉండాలి: కాలంతో సంబంధం లేకుండా శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. వేసవిలో మరీ ముఖ్యంగా పుష్కలంగా నీరు తాగాలి. డీహైడ్రేషన్ కు గురైతే కళ్లు పొడిగా మారి చికాకు పెడతాయి. కళ్లు పొడిబారకుండా ఉండేందుకు ఎక్కువగా నీరు తాగాలి.

కాంటాక్ట్ లెన్స్‌తో ఈత వద్దు: కాంటాక్ట్ లెన్సులు ధరించి ఈత కొట్టొద్దు. కాంటాక్ట్ లెన్సుల్లో బ్యాక్టీరియా, వైరస్ లు, ఇతర సూక్ష్మక్రిములు ఇరుక్కుపోయి ఇన్ఫెక్షన్లకు కారణం అవుతాయి. అలాగే ఈత కొట్టేటప్పుడు గాగుల్స్ ధరించడం మంచిది.

టోపీ ధరించాలి: ముఖంపై ఎండ పడకుండా టోపీ ధరించాలి. టోపీ ముందు భాగం ముందుకు వచ్చేలా ఉండే వాటినే ఎంచుకోవాలి. దీని వల్ల నేరుగా సూర్య కిరణాలు కంట్లో పడకుండా చూసుకోవచ్చు.

కాటన్ దుస్తులు ధరించాలి: ఎక్కువగా ఎండలో తిరగాల్సిన పని అయితే మంచి దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తులు, లేత రంగులు ఎంచుకోవాలి. వీటి వల్ల సూర్య కిరణాల పరావర్తనం చెందకుండా ఉంటాయి.

# వేప, బొప్పాయి ఆకులను వాడితే డెంగ్యూ జ్వరం త్వరగా నయం అవుతుంది



వర్షాకాలం ప్రారంభమైతే దోమల బెడద మొదలవుతుంది. దోమల వల్ల అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయి. డెంగ్యూ జ్వరం వంటి ప్రాణాంతక వ్యాధులు ఇప్పుడు విస్తరిస్తున్నాయి. డెంగ్యూ అనేది వైరల్ ఫ్లూ లాంటి వ్యాధి. ఆడ ఈడిస్ ఈజిప్టి దోమలు కుట్టడం వల్ల ఇది వస్తుంది. డెంగ్యూ యొక్క కొన్ని సాధారణ లక్షణాలు వాంతులు, తీవ్రమైన తలనొప్పి, వికారం, దద్దుర్లు, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పి, కళ్ల వెనుక నొప్పి మరియు గ్రంధుల వాపు.

ఈ లక్షణాలకు సకాలంలో చికిత్స చేయకపోతే, అవి అలసట, వాంతిలో రక్తం, నిరంతర వాంతులు, చిగుళ్ళలో రక్తస్రావం, విశ్రాంతి లేకపోవడం మరియు తీవ్రమైన కడుపు నొప్పి వంటి ప్రధాన సమస్యలకు దారితీయవచ్చు. డెంగ్యూకి నిర్దిష్ట చికిత్స లేదు. చికిత్సలో ప్రస్తుతం లక్షణాలను నిర్వహించడం ఉంటుంది. అదృష్టవశాత్తూ, డెంగ్యూ జ్వరం నుండి త్వరగా కోలుకోవడానికి మీకు సహాయపడే కొన్ని ఎఫెక్టివ్ హోం రెమెడీస్ ఉన్నాయి.

మెంతి ఆకులు శక్తివంతమైన నొప్పి నివారిణి. ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం వడకట్టిన ద్రవాన్ని తాగడం ద్వారా మీరు దాన్ని పొందవచ్చు.

నారింజ రసం రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ సి అద్భుతంగా పనిచేస్తుందని మనందరికీ తెలుసు. ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది.

వేప ఆకులు వేప ఆకులు వాటి ఔషధ గుణాలకు ప్రసిద్ధి. శరీరంలో వైరస్ పెరుగుదల మరియు వ్యాప్తిని నియంత్రించడంలో ఇది చాలా సహాయపడుతుంది. ఇది తెల్ల రక్త కణాల ప్లేట్‌లెట్ మరియు ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో కూడా సహాయపడుతుంది. కొన్ని వేప ఆకులను నీటిలో కలిపి ఆ ద్రవాన్ని త్రాగాలి.

బొప్పాయి ఆకులు డెంగ్యూ జ్వరానికి బొప్పాయి ఆకులు ఉత్తమ ఔషధం. డెంగ్యూ లక్షణాల నుండి ఉపశమనానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడానికి సహాయపడుతుంది. మీరు రోజుకు రెండుసార్లు బొప్పాయి ఆకులను గ్రైండ్ చేసి జ్యూస్ తాగవచ్చు.

కొబ్బరి నీరు డెంగ్యూ జ్వరం వాంతులు కలిగించవచ్చు. ఇది మిమ్మల్ని డీహైడ్రేషన్‌గా భావించేలా చేస్తుంది. దీనిని నివారించడానికి, మీరు మీ ఆహారంలో కొబ్బరి నీటిని చేర్చుకోవచ్చు.

పసుపు మరియు నల్ల మిరియాలు మీ రోగనిరోధక శక్తికి పసుపు ఎంత మేలు చేస్తుందో మనందరికీ తెలుసు. ఈ సూపర్‌ఫుడ్‌లో అనేక యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ఇన్‌ఫెక్షన్‌ను తొలగించడానికి మరియు వైరస్‌లతో పోరాడటానికి కీలక స్థాయిలలో పని చేస్తాయి. మీరు తయారుచేసే ఏదైనా వంటకంలో దీన్ని జోడించండి లేదా వేడి పాలతో తినండి.

ఆహారాలు ఉసిరి, కివి, నారింజ మరియు పైనాపిల్ వంటి సిట్రస్ పండ్లను తినండి. దానిమ్మ మరియు బొప్పాయి కూడా సిఫార్సు చేయబడింది. మీరు కూరగాయల సూప్‌లను కూడా తినవచ్చు. ఖిచ్డీ మరియు మూంగ్ దాల్ సూప్ వంటి తేలికపాటి మరియు ఇంట్లో వండిన భోజనం తినండి. పాలవిరుగుడు ఆర్ద్రీకరణకు కూడా మంచిది మరియు జీర్ణక్రియలో సహాయపడుతుంది. గోధుమ రొట్టెలను నివారించండి మరియు వాటికి బదులుగా జొన్న రొట్టె తినండి ఎందుకంటే అవి సులభంగా జీర్ణమవుతాయి. డెంగ్యూ జ్వరం సమయంలో ప్రాసెస్ చేసిన లేదా ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం మానుకోండి. అలాగే షుగర్ ఫుడ్స్‌ను నివారించండి ఎందుకంటే ఇది వైద్యం ఆలస్యం అవుతుంది.

# కెమికల్ ఆధారిత హెయిర్ డై మానుకోండి..



మీరు దుకాణంలో కొనుగోలు చేసిన రసాయన జుట్టు రంగును ఉపయోగిస్తున్నారా? లేదా సరదాగా మీ జుట్టుకు రంగు వేయడం గురించి ఆలోచిస్తున్నారా? సంబంధం లేకుండా, రసాయన ఆధారిత హెయిర్ డైలను ఉపయోగించడం అనేది మీ జుట్టుకు మీరు చేయగలిగే చెత్త పని. రసాయన రంగులను ఉపయోగించకుండా, సహజమైన మరియు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు ఎల్లప్పుడూ ఉన్నాయి. జుట్టు రంగులకు కూడా ఇది ఉత్తమ ఎంపిక.

రసాయన ఆధారిత జుట్టు రంగుల కోసం డబ్బు ఖర్చు చేయడం మానేయండి మరియు మీ జుట్టును పోషించడానికి సహజ ఉత్పత్తులను ప్రయత్నించండి. ఇక్కడ మీరు కేవలం కొన్ని పదార్థాలతో ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోగల మూడు సహజమైన జుట్టు రంగులు ఉన్నాయి.

జుట్టు నష్టం కెమికల్ బేస్డ్ హెయిర్ డైలను ఉపయోగించడం వల్ల మీకు ఇతర హెయిర్ డై కంటే డార్క్ హెయిర్ వస్తుంది. కానీ ఆ రంగు కోసం మీరు జుట్టు రాలడం, విరగడం, డల్ హెయిర్ వంటి జుట్టు సమస్యలను ఎదుర్కొంటారు. జుట్టు రంగులు అమ్మోనియా, మోనోఎథనోలమైన్ లేదా ఫ్రీ ఆక్సైడ్‌ల వంటి రసాయనాలతో నిండి ఉంటాయి, ఇవి మన జుట్టు క్యూటికల్‌లను విచ్ఛిన్నం చేస్తాయి మరియు దాదాపుగా కోలుకోలేని జుట్టును దెబ్బతీస్తాయి. కొన్ని హెయిర్ డైలను తరచుగా ఉపయోగించడం అవసరం, ఇది జుట్టు మూలాలను బలహీనపరుస్తుంది మరియు జుట్టు రాలడానికి దారితీస్తుంది. కెమికల్ హెయిర్ డైలను ఉపయోగించడం వల్ల మీ జుట్టు సహజమైన తేమను పోగొట్టి, పొడి మరియు పెళుసుగా ఉండే జుట్టుకు దారితీస్తుంది.

హెన్నా మరియు నీలిమందు హెన్నా ఆకులతో తయారు చేసిన పేస్ట్‌ని ఉపయోగించడం అనేది మీ జుట్టుకు సహజంగా రంగులు వేయడానికి చాలా పాత ట్రిక్. ఎక్కువగా, ఇది జుట్టుకు నారింజ రంగును ఇస్తుందని ప్రజలు భయపడతారు. హెన్నా యొక్క ప్రయోజనాలు అపారమైనప్పటికీ, ప్రజలు దాని రంగు కారణంగా దీనిని ఉపయోగించరు. కాబట్టి, మీ గోరింటకు నీలిమందు (హెర్బ్) పొడిని జోడించడం మరియు మీ జుట్టుకు అప్లై చేయడం అనేది తాజా హ్యాక్. నీలిమందు మీ జుట్టుకు మంచిది మరియు మీ జుట్టుకు చక్కని నలుపు రంగును ఇచ్చే బలమైన కలరింగ్ ఏజెంట్.

కాఫీ మీకు సహజంగా గోధుమ రంగు జుట్టు ఉంటే మరియు దానిని అలాగే ఉంచాలనుకుంటే లేదా మీ నల్లటి జుట్టుకు కొన్ని గోధుమ రంగు గీతలు అవసరమైతే, కాఫీ హెయిర్ డైని ప్రయత్నించండి. నిజానికి, కాఫీ జుట్టుకు గొప్ప ఎంపిక. కాఫీ హెయిర్ డైలా పనిచేయడమే కాకుండా మూలాలను బలోపేతం చేయడం ద్వారా జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. దీన్ని చేయడానికి, మీరు ఎస్ప్రెస్సో వంటి కొన్ని డార్క్ రోస్ట్ ఆర్గానిక్ కాఫీని కొనుగోలు చేయాలి మరియు దాని బలమైన మిశ్రమాన్ని మీ జుట్టుపై అప్లై చేయాలి. కాఫీ హెయిర్ డై వేసుకునే ముందు మీరు మీ జుట్టును షాంపూతో శుభ్రం చేసుకోవాలి. తర్వాత ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి, కొద్దిసేపటి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.

బీట్‌రూట్ మీ జుట్టు ఎరుపు లేదా గులాబీ కావాలా? బీట్‌రూట్‌తో తయారు చేసిన హెయిర్ మాస్క్ మీ జుట్టు సహజంగా ఆ రంగును పొందడానికి సహాయపడుతుంది. ఒక్కోసారి మీ జుట్టు రంగును మార్చుకోవడం సరదాగా ఉంటుంది. మరియు ఖరీదైన మరియు జుట్టుకు హాని కలిగించే పార్లర్ చికిత్సలను ఆశ్రయించకండి, సహజ మార్గాలను ప్రయత్నించండి. ఇందుకోసం బీట్‌రూట్‌ను తరిగి కొద్దిగా నీరు పోసి ఓవెన్‌లో మెత్తగా అయ్యేవరకు బేక్ చేసి మిక్స్ చేసి వడగట్టి అందులో కాస్త కొబ్బరినూనె వేయాలి. ఈ రంగును మీ జుట్టుకు పట్టించి, గంటసేపు అలాగే ఉంచి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. సహజంగా కడగడానికి ముందు రంగు కొన్ని వారాల పాటు మీ జుట్టులో ఉంటుంది.

# జీడిపప్పు ఎక్కువగా తినే అలవాటుందా..?



జీడిపప్పులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. దీనిని పలు ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తారు. జీడిపప్పు తింటే ఎముకలు దృఢంగా తయారవుతాయి. అదే సమయంలో దీన్ని తినడం వల్ల చర్మం కూడా ఆరోగ్యవంతంగా మారుతుంది. అయితే జీడిపప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీడిపప్పులో అధిక మొత్తంలో పోషకాలు ఉన్నందున, జీడిపప్పును అధికంగా తినకుండా ఉండాలంటున్నారు.

**జీడిపప్పు తినడం వల్ల కలిగే నష్టాలు..**

ఊబకాయం పెరుగుతుంది: జీడిపప్పులో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. దీన్ని ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం, రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే మధుమేహం, థైరాయిడ్ రోగులు జీడిపప్పు తినకూడదు. మీరు ఇప్పటికే ఊబకాయంతో ఉన్నట్లయితే, మీరు జీడిపప్పు తినకుండా ఉండాలి.

కిడ్నీ స్టోన్: జీడిపప్పులో మంచి మొత్తంలో మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. అందువల్ల జీడిపప్పును ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యలు వస్తాయి. అటువంటి పరిస్థితిలో, మీకు ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉన్నట్లయితే, మీరు జీడిపప్పును తినకుండా ఉండాలి. ఎందుకంటే జీడిపప్పు తీసుకోవడం వల్ల ఈ సమస్య మరింత పెరుగుతుంది.

డీహైడ్రేషన్ సంభవించవచ్చు: జీడిపప్పులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీరు ఎక్కువ ఫైబర్ తిన్న తర్వాత తక్కువ నీరు తాగితే డీహైడ్రేషన్ సంభవించవచ్చు. ఎందుకంటే ఫైబర్ సరిగ్గా కరిగిపోవడానికి నీరు అవసరం. శరీరంలో పీచుపదార్థం ఎక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని నీటిని పీల్చుకుంటుంది. దీని వల్ల మలబద్ధకం వంటి సమస్యలు కూడా మొదలవుతాయి.

ఊపిరితిత్తుల సమస్య: జీడిపప్పులో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఇనుము అధిక వినియోగం కణాల పనిని ప్రభావితం చేస్తుంది. కణాలలో ఇనుము నిక్షిప్తమవుతుంది. ఇది ఊపిరితిత్తుల కణాలలో పేరుకుపోయినట్లయితే.. ఆస్తమా లక్షణాలు కనబడతాయి. దీంతో మనిషికి శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది.

# సబ్జా గింజలు తెగ తినేస్తున్నారా? జాగ్రత్త!




సబ్జా గింజలు(చియా సీడ్స్) వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. బరువు తగ్గించడంలో సబ్జా గింజలు చక్కగా పని చేస్తాయని న్యూట్రిషనిస్టులు చెబుతారు. సబ్జా గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. సబ్జా గింజలు ఆవాల పరిమాణంలో చిన్నగా, నల్లగా ఉంటాయి. వీటిని నీటిలో లేదా పాలలో నానబెడితే నల్ల విత్తనం చుట్టూ తెలుపు రంగులో ఏర్పడి పెద్దగా మారుతుంది.

వేసవి కాలంలో నీటిలో నానబెట్టిన సబ్జా గింజలు తీసుకుంటే శరీరం చల్లబడుతుందని అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుందని చెబుతారు. అయితే ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ సబ్జా గింజలను అతిగా తింటే ఆరోగ్య సమస్యలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

జీర్ణక్రియ సమస్యలు: సబ్జా విత్తనాలను ఎక్కువగా తీసుకుంటే జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. చియా విత్తనాల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే వాటిని సరిగ్గా జీర్ణం చేసుకోవడం కష్టంగా ఉంటుంది. రోజులో సబ్జా విత్తనాలను ఒక మోతాదు వరకే తీసుకోవాలి. అంతకుమించి తీసుకుంటే సమస్యలు తప్పవు. చియా విత్తనాలను అతిగా తింటే విరేచనాలు, ఉబ్బరం, స్టమక్ క్రాంప్స్ వస్తాయి.

రక్తపోటు సమస్యలు: చియా విత్తనాలు రక్తాన్ని పలుచగా చేస్తాయి. సబ్జా గింజల్లో ఉండే ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్లకు రక్తాన్ని పలుచన చేసే లక్షణాలు ఉంటాయి. ఎక్కువ మొత్తంలో సబ్జా విత్తనాలను రోజూ తీసుకుంటే రక్తపోటు సమస్యలు వస్తాయి. ఒకవేళ బీపీ మందులను తీసుకునేవారైతే.. సబ్జా గింజలను తినే ముందు వైద్యులను సంప్రదించాలి.

చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది: చియా గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి చక్కెరను గ్రహించే గట్ సామర్థ్యాన్ని ఆటంకపరుస్తాయి. దాని వల్లల రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. సబ్జా గింజల్లోని ఈ గుణాలు డయాబెటిస్ ఉన్న వారికి, ఇప్పటికే మందులు, ఇన్సులిన్లు తీసుకుంటున్న వారికి సమస్యలను తెచ్చిపెడుతుంది. అందుకే సబ్జా విత్తనాలను మోతాదుకు మించి తీసుకోవద్దు.

రోజూ ఎంత మొత్తంలో సబ్జా గింజలు తినాలి? చియా విత్తనాలను రోజుకు 1 - 1.5 టేబుల్ స్పూన్ల వరకు మాత్రమే తీసుకోవాలి. ఇలా ఒక మోతాదులో సబ్జా విత్తనాలు తీసుకోవడం వల్ల ఇందులోని ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, ఫాస్ఫరస్, జింక్ శరీరానికి అందుతాయి.

సబ్జా విత్తనాలను ఎలా తీసుకోవాలి? చియా విత్తనాలను నీటిలో నానబెట్టి తీసుకోవాలి. నీటిలో నానబెట్టి ఆ నీటిని అలాగే నేరుగా తాగేయవచ్చు. లేదా ఫలుడా లాంటి డిజెర్ట్స్ లో జోడించుకోవచ్చు. ఇతర ఆహారాల్లో సబ్జా గింజలను భాగం చేసుకోవచ్చు.

చియా విత్తనాల పోషకాలు: చియా విత్తనాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. 2 టేబుల్ స్పూన్ల చియా విత్తనాల్లో 138 కేలరీలు, 4.7 గ్రాముల ప్రోటీన్, 8.7 గ్రాముల ఫ్యాట్, 9.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్, థయామిన్, నియాసిన్ కూడా పుష్కలంగా ఉంటాయి.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నవరత్నాల రూపశిల్పి YS జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ప్రతిష్ఠాత్మకంగ పూతలపట్టు మండలం, వడ్డేపల్లి సచివాలయం పరిధిలోని కిచ్చన పల్లి, కిచ్చిన పల్లి హెచ్ డబ్ల్యు, కుప్పన పల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ప్రారంభించి గడప గడపకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తూ మరియు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతం

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జె.శ్యామల రావు అన్నారు. బుధవారం ఉదయం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ క్యాంపస్‌లో చేరిన ప్రతీ విద్యార్థికి ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అందించే విధంగా అన్ని కోర్సులను మార్పులు చేసి అందిస్తున్న విధానం బాగుందన్నారు. దీని ఫలితంగా 3600 ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఆర్ట్స్, సైన్స్ కళాశాలల విద్యార్థులకు సైతం మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌లు, స్టార్టప్ కల్చర్‌ను అభివృద్ధి చేస్తున్నారన్నారు. వందకు పైగా స్టార్టప్‌లు వర్సిటీ క్యాంపస్‌లు పనిచేయడం మంచి పరిణామమన్నారు. ఇతర విద్యార్థులు దీని నుంచి స్ఫూర్తిని పొంది, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవకాశం ఉంటుందన్నారు.

నాడు-నేడు స్ఫూర్తితో వర్సిటీ భవనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు, ఆధునీకరించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో



పురాతన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలుస్తోందన్నారు. గత నాలుగు సంత్సరాలుగా గణనీయమైన మార్పులు ఏయూలో చోటుచేసుకున్నాయన్నారు. ద వీక్-హన్స్ సర్వేలో అఖిలభారత స్థాయిలో 9వ స్థానం సాధించడం పట్ల వీసీ ప్రసాద రెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ప్రవేశాల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం మంచి పరిణామమన్నారు. ఏయూలో నాణ్యమైన విద్య లభిస్తోందనే భావన ప్రజల్లో గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్యామలరావుకు వివరించారు.

**సుదీర్ఘ పర్యటన**

ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల స్టార్టప్,ఇంక్యుబేషన్ సెంటర్ అ హబ్‌ను సందర్శనతో తన పర్యటనను స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్యామల రావు ప్రారంభించారు. అనంతరం నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగం, అలగారిథమ్, డ్రీమ్ వాల్, సీమెన్స్ సిఓఈ, అంబేద్కర్ ఆడిటోరియం, సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ స్టూడియో, కె.వి గోపాలస్వామి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, ఏయూ స్కూల్ ఇఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్, ఫార్మ హబ్-ఎలిమెంట్, ఫార్మశీ విద్యార్థినుల హాస్టల్ భవనం, దూరవిద్య కేంద్రం, ఏయూ ఇంజనీరింగ్ హాస్టల్స్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్దిని నేరుగా విద్యార్థులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు పర్యటన కొనసాగింది.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అధికారులు, డీన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నిలిచిపోయిన ట్రక్కులు.. వాటిల్లో రూ.1,070 కోట్ల కరెన్సీ



తమిళనాడులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ఆర్బీఐ నుంచి బ్యాంకులకు వెళుతున్న కరెన్సీ ట్రక్కులు ఉన్నట్టుండి నిలిచిపోయాయి. దీంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఆర్ బీఐ చెన్నై శాఖ రెండు ట్రక్కుల్లో రూ.1,070 కోట్లను విల్లుపురానికి పంపించింది. రెండు ట్రక్కులు ఈ కరెన్సీ కట్టలతో విల్లుపురానికి బయల్దేరాయి. అక్కడి నుంచి జిల్లాలోని బ్యాంకులకు కరెన్సీ పంపిణీ జరగాల్సి ఉంది.

ఓ ట్రక్కులో సాంకేతిక సమస్య ఏర్పడడంతో తాంబరం వద్ద రెండు ట్రక్కులు ఆగిపోయాయి. జాతీయ రహదారిపై వెళుతున్న వీటికి 17 మంది పోలీసులు కాపలాగా ఉన్నారు. రూ.535 కోట్ల కరెన్సీని తరలిస్తున్న ఓ ట్రక్ నిలిచిపోయినట్టు క్రోమ్ పేట్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు మరింత భద్రతను కల్పించారు.

తాంబరంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిద్ధ ప్రాంగణానికి ట్రక్కులను తరలించారు. తాంబరం అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీనివాసన్ అక్కడకు చేరుకుని భద్రతను పర్యవేక్షించారు. సమస్యలేని ట్రక్ ను భద్రత నడుమ అక్కడి నుంచి పంపించారు. ఓ ట్రక్ లో సమస్యను మెకానిక్ లు సరిచేయలేకపోవడంతో దాన్ని తిరిగి చెన్నైలోని ఆర్ బీఐ కి పంపించే ఏర్పాట్లు చేశారు.

# పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి



**పార్వతీపురం, (డీపీఆర్వో):** జిల్లాలో ఈనెల 20 న జరగబోయే గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలసి పరీక్ష ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పురపాలక శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటిని అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ చేసి, బ్లీచింగ్ వేయాలని ఆదేశించారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని ఆ సమయం లో అన్ని పరీక్షా కేంద్రాల వద్దా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇద్దరు మహిళా పోలీసులు,ఇద్దరు కానిస్టేబుల్స్ ను నియమించాలని పోలీసు శాఖ అధికారులను కోరారు. ఇన్విజిలేటర్లు, సూపర్వైజర్లు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ ను కోరారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.ప్రేమ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ కె.రమణ, చీఫ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఉత్సాహంగా 10వ వేసవి శిక్షణ శిబిరం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** శిబిరంలో భాగంగా 10వ రోజైన బుధవారం నాడు పాఠశాల విద్యార్థులకు సంగీతం, కథలు చెప్పడం, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్ లలో శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగీతం మాస్టర్ డాక్టర్ చక్రవర్తి సీతారామయ్య.. విద్యార్థులకు వందనమమ్మా భారతమా అనే పాటను నేర్పించడం జరిగింది. అలాగే స్వచ్ఛభారత్ పై కూడా పాటను నేర్పించడం జరిగింది.

ప్రతిరోజు కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్ లో నిష్ణాతులైన ఉపాధ్యాయులుచే శిక్షణ ఇస్తున్నామని లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సీహెచ్.వాణి, పీ.వీరబాబు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాటసాని



మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్:20 వార్డ్ :52 వ సచివాలయం పరిధిలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్యే వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ, జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.

ఈకార్యక్రమంలో...స్థానిక వార్డ్ కార్పొరేటర్ ఏ.నాగ లక్ష్మీరెడ్డి, 20 వ వార్డులోని నాయకులు...శివ వరం మహేశ్వర రెడ్డి,భీమ శంకర్ రెడ్డి,రంగారెడ్డి,సుకుమార్ రెడ్డి,సంజీవ రెడ్డి, కేశవరెడ్డి, ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నవీన్, రామ్మోహన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,శంకర్ గౌడ్, మల్లికార్జున, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి,కార్పొరేటర్ & స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు,కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి,కర్నూలు డి.ఏ.ఎ.బి. చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి,ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅక్కిమి హనుమంతు రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడు యూనిస్ భాష,వైఎస్సార్ సీపీ నాయకులు వైజా. బాలచంద్ర రెడ్డి, తిరుపాల్, పెద్దన్న, కేశవరెడ్డి, బాబాన్న, కలాం బాషా,శ్రీనివాస్ రెడ్డి ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ కావాలి.. నా భర్తకు పెరోల్ ఇవ్వండి

### ఓ మహిళ అభ్యర్థన

**భోపాల్:** మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సెంట్రల్ జైలు అధికారులకు ఓ మహిళ అరుదైన అభ్యర్థన చేసింది. తనకు సంతానం కావాలని.. అందుకోసం జైల్లో ఉన్న తన భర్తను పెరోల్‌పై విడుదల చేయాలని ఆ మహిళ దరఖాస్తు చేసుకుంది.

గ్వాలియర్‌లోని శివ్‌పురి ప్రాంతానికి చెందిన దారా సింగ్ జాతవ్ అనే వ్యక్తికి ఏడేళ్ల క్రితం ఓ మహిళతో వివాహమైంది. అయితే పెళ్లయిన కొద్ది రోజులకే ఓ హత్య కేసులో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఆ కేసులో అతడు దోషిగా తేలడంతో జీవితఖైదు విధించారు. అప్పటి నుంచి గ్వాలియర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే, ఇటీవల దారా భార్య, కుటుంబసభ్యులు జైలు అధికారులకు ఓ దరఖాస్తు చేసుకున్నారు. తనకు పిల్లలు కావాలని, అందువల్ల తన భర్తను పెరోల్‌పై విడుదల చేయాలని దారా భార్య అభ్యర్థించింది.

దీనిపై సెంట్రల్ జైలు సూపరిండెంట్ మాట్లాడుతూ.. ఆ మహిళ దరఖాస్తును శివ్‌పురి ఎస్పీకి పంపించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ జైలు నిబంధనల ప్రకారం.. జీవితఖైదు పడిన దోషి రెండేళ్ల శిక్షాకాలం పూర్తి చేసుకున్న తర్వాత అతడి సత్ప్రవర్తన ఆధారంగా పెరోల్ పొందే అవకాశముందని జైలు అధికారులు తెలిపారు. అయితే దీనిపై జిల్లా కలెక్టర్ తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

కాగా.. గతంలోనూ ఓ రాజస్థాన్ మహిళ ఇలాంటి అభ్యర్థనతోనే కోర్టును ఆశ్రయించగా.. అక్కడి హైకోర్టు అరుదైన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. సంతానం పొందేందుకు తనకున్న హక్కును వినియోగించుకునేందుకు జైల్లో ఉన్న తన భర్తను విడుదల చేయాలని ఓ మహిళ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అప్పట్లో విచారణ జరిపిన జోధ్‌పూర్ ధర్మాసనం.. ఆ ఖైదీకి 15 రోజుల పెరోల్ మంజూరు చేసింది.

## శ్రీలంకలో రామాయణ కట్టడాల అభివృద్ధికి యూపీ సర్కార్ సాయం



యూపీలో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టిస్తున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఆధ్యాత్మిక పర్యాటకానికి అంతే స్థాయిలో పెద్దపీట వేస్తోంది. ఇదే క్రమంలో దేశ విదేశాల నుంచి భారతీయ మూలాలున్న వ్యక్తుల్ని, నీరు, మట్టిని తెప్పించి పూజలు, యాగాలు కూడా చేయిస్తోంది. ఇప్పుడు ఏకంగా విదేశాల్లో భారతీయ జ్ఞాపకాల్ని పదిలం చేసేందుకు కొత్త వ్యూహం సిద్ధం చేసింది.

భారత్ లో శ్రీలంక హైకమిషనర్ అశోక్ మిలింద తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో సమావేశమయ్యారు. సుదీర్ఘంగా సాగిన వీరిద్దరి భేటీలో శ్రీలంకతో యూపీని అనుసంధానించేలా, ఇరు ప్రాంతాల మధ్య ఆధ్యాత్మిక సంబంధాలు పెంచే విధంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీలంకలో రామాయణ కాలం నాటి కట్టడాలు, స్థలాల అభివృద్ధి చేసేందుకు యూపీ సీఎం ప్రతిపాదించారు. దీనికి లంక హైకమిషనర్ అశోక్ కూడా సానుకూలంగా స్పందించారు.

ఒకప్పుడు భరత ఖండంలో భాగంగా చెప్పుకునే ప్రస్తుత శ్రీలంకలో రామాయణ కాలం నాటి స్థలాలు,కట్టడాలు చాలానే ఉన్నాయి. అయితే పేదరికంతో కునారిల్లుతున్న లంకకు వాటిని అభివృద్ధి చేసే పరిస్థితి లేదు. దీంతో యూపీ సర్కార్ తానే ముందుకొచ్చి వీటిని అభివృద్ధిచేస్తామని ప్రతిపాదిస్తోంది. దీనికి ప్రతిగా అప్పటి కాలం నాటి సంజీవని చెట్లను భారీ ఎత్తున యూపీకి పంపేలా రాయబారికి యోగి ఆదిత్యనాథ్ ప్రతిపాదించారు.

అలాగే శ్రీలంకలో రామాయణ కాలం నాటి ఆధ్యాత్మిక స్థలాల్ని అభివృద్ధి చేస్తున్నందున ఆ తర్వాత యూపీ నుంచి వచ్చే భక్తుల్ని విరివిగా అక్కడ పర్యటించేందుకు అనుమతించేలా యోగి, అశోక్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యూపీ సీఎం యోగి నుంచి వచ్చిన ప్రతిపాదనల్ని హైకమిషనర్ అశోక ప్రశంసించారు. యూపీ అభివృద్ధికి యోగి చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు.

# సీబీఐ నా స్టేట్ మెంట్ తీసుకుందనేది అవాస్తవం

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విషయంపై ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లం తొలిసారిగా స్పందించారు. ఈ కేసులో సీబీఐ అధికారులు ఆయన స్టేట్ మెంట్ తీసుకున్నారు అంటూ ఓ మీడియా సంస్థ కథనం ప్రచురించడంపై అజయ్ కల్లం స్పందించారు. గురువారం ఉదయం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. సీబీఐ తన స్టేట్ మెంట్ తీసుకుందనేది అవాస్తవమని స్పష్టం చేశారు.

సీబీఐకి చెందిన ఎస్పీ ఒకరు ఇటీవల తన ఇంటికి వచ్చారని అజయ్ కల్లం తెలిపారు. ఇంటికి వచ్చే ముందు తనకు మెసేజ్ చేశారని, వైఎస్ వివేకా హత్య కేసుకు సంబంధించి ఐదు నిమిషాలు చిట్ చాట్ చేయాలని వస్తున్నట్లు అందులో చెప్పారన్నారు. ఆయనను ఇంట్లోకి ఆహ్వానించి, కాఫీ తాగుతూ మాట్లాడుకున్నామని అజయ్ కల్లం చెప్పారు. "ఆ రోజు మీటింగ్ కు నలుగురం హాజరయ్యాం. దాదాపు గంట, గంటన్నరో నాకు సరిగా గుర్తులేదు.. గడిచాక 'వైఎస్ వివేకా ఈజ్



నో మోర్' అని సీఎం జగన్ చెప్పారు. దీంతో మేం లేచి వచ్చేశాం. ఆ న్యూస్ తో మేమంతా షాక్ అయ్యాం" అని సీబీఐ ఎస్పీతో చెప్పినట్లు అజయ్ కల్లం పేర్కొన్నారు.

అయితే, వివేకా ఎలా చనిపోయాడు, కారణమేంటి, గుండెపోటా మరొకటా అని సీబీఐ ఎస్పీ అడగలేదు, తాను చెప్ప లేదని అజయ్ కల్లం పేర్కొన్నారు. చిట్ చాట్ గా మాట్లాడే విషయాలను ఎవి డెన్స్ గా పరిగణించరని, వాటికి ఆధారం ఉండదని వివరించారు. ఇలాంటి సంభాషణల ద్వారా ఏదైనా లీడ్ దొరకవచ్చనే ఉద్దేశంతోనే అధికారులు కలుస్తారని అజయ్ కల్లం చెప్పారు.


సీబీఐ ఎస్పీతో తాను చేసిన చిట్ చాట్ ను ఓ మీడియా సంస్థ స్టేట్ మెంట్ ఇచ్చారని కథనం ప్రచురించిందని అజయ్ కల్లం చెప్పారు. విశ్వసనీయ వర్గాల సమాచారం అంటూ ఆ కథనంలో ప్రచురించిన విషయాలు ఊహాజనితాలేనని వివరించారు. సీబీఐ అధికారితో మాట్లాడిన విషయం తన భార్యకే తెలియదని, కాన్ఫిడెన్షియల్ కాబట్టి రహస్యంగా ఉంచానని చెప్పారు. ఆ మీడియా కథనం ప్రచురించడంతో ఇప్పుడు బయటకు వెల్లడించాల్సి వస్తోందని అన్నారు.

విశ్వసనీయ సమాచారం అంటూ రాసే కథనాలపై సీబీఐ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అజయ్ కల్లం చెప్పారు. ఇలాంటి రాతలవల్ల సీబీఐ క్రెడిబిలిటీ పోతుందని అన్నారు. ఏ విచారణ సంస్థ అయినా సరే తాను సేకరించిన సమాచారం కానీ, తీసుకున్న స్టేట్ మెంట్ కానీ, విచారణలో బయటపడ్డ వివరాలు కానీ కోర్టులకు తప్ప బయట వెల్లడించకూడదని అజయ్ కల్లం చెప్పారు. తాజా కథనం నేపథ్యంపై సీబీఐ స్పందించాల్సిన అవ సరం ఉందని అజయ్ కల్లం చెప్పారు.




భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో పేరు తెచ్చిన భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన BJP MP బ్రిజిభూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని, భారత మహిళా రెజ్లర్లకు మద్దతుగా ఈ రోజు ఉక్కు ఉద్యోగులు స్టీల్ ప్లాంట్ ట్రైనింగ్ సెంటర్ వద్ద ధర్నా. మాట్లాడుతున్న TNTUC ఉప ప్రధాన కార్యదర్శి పల్లా పెంటారావు.

# దొంగలో 'భగవద్గీత' తెచ్చిన మార్పు



**భువనేశ్వర్:** ఒడిశాలో అనూహ్య ఘటన వెలుగులోకి వచ్చింది. పవిత్ర గ్రంథం భగవద్గీత ఓ దొంగలో మార్పు తీసుకొచ్చింది. దీంతో తొమ్మిదేళ్ల క్రితం ఓ ఆలయంలో చోరీ చేసిన విలువైన నగల్ని అతడు తిరిగి ఇచ్చేశాడు. అంతేకాకుండా తాను చేసిన ఈ పనికి క్షమాపణలు కోరుతూ ఆలయ పూజారికి లేఖ రాసి అక్కడ వదిలి వెళ్లాడు. ఈ ఘటన స్థానికంగా అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

వివరాల్లోకి వెళ్తే.. భువనేశ్వర్‌లోని గోపీనాథ్‌పూర్ రాధాకృష్ణ ఆలయంలో 2014 మే నెలలో చోరీకి గురైన శ్రీకృష్ణుడి ఆభరణాలు ఓం సంచితో పాటు ప్రత్యక్షమయ్యాయి. దీంతో పాటు క్షమాపణలు కోరుతూ లేఖ, జరిమానా కింద రూ.300లు ఆలయ ముఖద్వారం వద్ద లభ్యమయ్యాయి. అయితే, ఇటీవల భగవద్గీత చదివానని.. తన మార్గం తప్పని తెలుసుకొని రూ.లక్షల విలువ చేసే ఆభరణాలను వెనక్కి ఇచ్చేస్తున్నట్టు దొంగ పేర్కొన్నాడు. 2014లో యజ్ఞశాలలో ఆభరణాల్ని చోరీ చేసినప్పట్నుంచి తనకు పీడకలలు వస్తున్నాయని.. అనేక సమస్యలు తనను చుట్టుముట్టినట్టు లేఖలో పేర్కొన్నాడు.

మరోవైపు, తొమ్మిదేళ్ల క్రితం చోరీకి గురైన ఆభరణాలు తిరిగి దొరకడంతో ఆలయ అధికారులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఆలయ పూజారి దేబేష్ చంద్ర మహంతి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి కిరీటం, చెవిపోగులు, కంకణాలు, వేణువు తదితర ఆభరణాలతో బ్యాగును గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ముఖద్వారం వద్ద వదిలి వెళ్లిపోయారని తెలిపారు. అతడు చేసిన పనికి క్షమాపణలు కోరుతూ.. ఆ బ్యాగులో రూ.300లు కూడా ఉంచాడన్నారు. చోరీకి గురైన ఆభరణాలు ఇలా మళ్లీ దొరకడం అద్భుతమేనన్నారు. ఆభరణాలు మళ్లీ ఇలా కనిపిస్తాయని తాము అనుకోలేదని చెప్పారు. చోరీ ఘటన తర్వాత దేవతామూర్తులకు తాము కొత్త ఆభరణాలు చేయించామన్నారు. ఇది దైవ ప్రమేయం వల్లే జరిగిందన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివాలయం ఒరిగిపోతోంది



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివాలయంగా రికార్డులకెక్కిన ఉత్తరాఖండ్‌లోని తుంగనాథ్ ఆలయం ఐదారు డిగ్రీలు ఒరిగిపోతున్నట్టు పురావస్తు శాఖ అధికారులు గుర్తించారు. ఈ ఆలయం గర్వాల్ హిమాలయాల్లోని రుద్రప్రయాగ్ జిల్లాలో 12,800 అడుగుల ఎత్తున కొలువై ఉంది. ఆలయం ఉన్న భవన సముదాయంలోని ఇతర కట్టడాలు పది డిగ్రీల వరకు ఒరిగిపోతున్నట్టు అధికారులు తెలిపారు. దీంతో ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ఈ ఆలయాన్ని రక్షిత కట్టడాల జాబితాలో చేర్చాలని కోరినట్టు పేర్కొన్నారు.

ప్రభుత్వం కూడా అందుకు ఓకే చెప్పిందని, జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నంగా ప్రకటించే చర్యలు ప్రారంభించిందని, అందులో భాగంగా ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటిఫికేషన్ జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తున ఉన్న ఆలయంగా గుర్తింపు పొందిన తుంగనాథ్ శివాలయాన్ని 8వ శతాబ్దంలో కత్యూరీ పాలకులు నిర్మించారు. ఇప్పుడీ ఆలయాన్ని బద్రీ కేదార్ ఆలయ కమిటీ పర్యవేక్షిస్తోంది.

# గూఢచర్యం కేసులో ఫ్రీలాన్స్ జర్నలిస్టు, నేవీ మాజీ కమాండర్‌ల అరెస్టు

**ఢిల్లీ:** దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని సేకరించి, విదేశీ నిఘా సంస్థలకు అందజేస్తున్న ఓ ఫ్రీలాన్స్ జర్నలిస్టును, మరో నౌకాదళ మాజీ కమాండర్‌ను సీబీఐ అరెస్టు చేసింది. సీబీఐ అధికారులు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. ఓ విదేశీ వార్తా సంస్థ వెబ్‌సైట్‌కు వివేక్ రఘువంశీ భారత రక్షణ వ్యవహారాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు. అతడు కొంతకాలంగా దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించిన రహస్య సమాచారాన్ని సేకరిస్తున్నాడు. ఈ విషయంలో నేవీ మాజీ కమాండర్ ఆశిష్ పాఠక్ అతడికి సహకారం అంది



వివేక్ రఘువంశీ

స్తున్నాడు. దీనిపై సీబీఐ గత డిసెంబరు 9న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అప్పట్నుంచి వారిపై నిఘా ఉంచింది. ఢిల్లీ, జైపూర్‌లలో రఘువంశీ నివసించిన 15 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డిస్కుల్లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. వాటిని విశ్లేషించిన తర్వాత విదేశీ సంస్థలతో రఘువంశీ చేసుకున్న ఒప్పందాలు వెల్లడైనట్లు అధికారులు పేర్కొన్నారు. విదేశీ సంస్థల నుంచి రఘువంశీ కుటుంబానికి పెద్ద ఎత్తున డబ్బు అందినట్లు వెల్లడించారు. రఘువంశీ, ఆశిష్ పాఠక్‌లను కోర్టులో ప్రవేశపెట్టగా, వారికి ఆరు రోజులపాటు సీబీఐ కస్టడీ విధించింది.

# త్వరలో ప్రయోగించబోయే గూఢచర్య ఉపగ్రహాన్ని పరిశీలించిన కిమ్ జాంగ్ ఉన్



ఉత్తర కొరియా దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ మరోసారి తెరపైకి వచ్చారు. త్వరలో రోదసిలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్న తమ గూఢచర్య ఉపగ్రహాన్ని పరిశీలించారు. ఓ ఏరోస్పేస్ కేంద్రంలో ఉన్న ఆ స్పై శాటిలైట్ ను అధినేత కిమ్ జాంగ్ ఉన్ సందర్శించారని ఉత్తర కొరియా ప్రభుత్వ మీడియా సంస్థ కేసీఎన్ఏ వెల్లడించింది.

ఈ సందర్భంగా కిమ్ వెంట ఆయన కుమార్తె కూడా ఉన్నట్టు తెలిపింది. ఈ గూఢచర్య ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు కిమ్ ఆమోదం తెలిపారని, ఉత్తర కొరియా నిఘా సామర్థ్యాన్ని ఇనుమడింపజేసేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుందని ఆయన భావిస్తున్నారని వివరించింది.

కాగా, దీనిపై అమెరికా ప్రభుత్వం స్పందించింది. బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించడానికి వినియోగించే సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉత్తర కొరియా రాకెట్ ప్రయోగాలు చేపడుతోందని అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి తెలిపారు. ఉత్తర కొరియా మరోసారి ఐక్యరాజ్యసమితి తీర్మానాలను తుంగలో తొక్కుతోందని విమర్శించారు.

# మోడల్‌కు రూ.2 కోట్ల పరిహారంపై స్టే

## ఐటీసీ హెూటల్స్‌కు సుప్రీంలో ఊరట

**ఢిల్లీ:** మోడల్‌కు జుత్తు కత్తిరించడంలో చోటుచేసుకున్న లోపానికిగానూ రూ. 2కోట్ల పరిహారం చెల్లించాలని ఐటీసీ హెూటల్స్‌కు జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. పరిహారం అనేది సమర్పించిన ఆధారాలను బట్టి ఉండాలిగానీ, అడిగినంత మాత్రానే ఇవ్వడం సరికాదని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ సుధాంశు ధూలియాలతో కూడిన ధర్మాసనం బుధవారం తేల్చి చెప్పింది. సమాధానం దాఖలు చేయాలని మోడల్ ఆష్నా రాయ్‌కు నోటీసులిచ్చింది. మోడల్ ఆష్నా రాయ్ 2018 ఏప్రిల్ 12వ తేదీన ఢిల్లీలోని ఐటీసీ మౌర్య హెూటల్‌కు జుత్తు కత్తిరించుకోవడానికి వెళ్లారు. ప్రతిసారీ ఆమెకు జుత్తు కత్తిరించే హెయిర్ డ్రెస్సర్ లేకపోవడంతో మరొకరిని హెూటల్ యాజమాన్యం ఏర్పాటు చేసింది. రాయ్ చేసిన ప్రత్యేక సూచనల మేరకు అతడు జుత్తును సరి చేశారు. అయితే హెయిర్ డ్రెస్సర్ పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. ఈ సమస్యవల్ల తాను మోడలింగ్‌లో అవకాశాలను కోల్పోయానని, మానసికంగా కుంగిపోయానని ఆరోపిస్తూ ఎన్‌సీడీఆర్‌సీని ఆశ్రయించారు. విచారణ జరిపిన ఎన్‌సీడీఆర్‌సీ 2021 సెప్టెంబరు 21న రూ.2 కోట్లు మోడల్‌కు చెల్లించాలని తీర్పు చెప్పింది. దీనిని ఐటీసీ హెూటల్స్ యాజమాన్యం సుప్రీంకోర్టులో సవాలు చేసింది.

# చంద్రబాబు నాయుడు రోడ్ షో, బహిరంగసభ విజయవంతం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం అనకాపల్లిలో జరుగు ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కు ఘన స్వాగతం పలకాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రజలను తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. గురువారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు మాట్లాడారు. అనకాపల్లి ప్రజానీకం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థలు తెలుగు మహిళా తెలుగు రైతు తెలుగు యువత తెలుగు నాడు కార్మిక విభాగం , బీసీ ఎస్సీ ఎస్టీ విభాగాలు , ఎన్టీఆర్ ఫ్యాన్స్ బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంల నుండి పాల్గొని రోడ్ షో ను సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు సాయంత్రం 5:30 గంటలకు అనకాపల్లి పట్టణంలో సుంకర మెట్టు జంక్షన్ కి చేరుకుంటారని అక్కడనుండి రోడ్ షో ప్రారంభమవుతుందని మెయిన్ రోడ్ , రింగ్ రోడ్ జంక్షన్ వన్ వై ట్రాఫిక్ జంక్షన్ చేపల బజారు జంక్షన్ చిన నాలుగు రోడ్ల జంక్షన్ శ్రీ కన్యకా పరమేశ్వరి జంక్షన్ వీధి వేల్పుల వీధి జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం మీదుగా నెహ్రూ చౌక్ జంక్షన్ కు చేరుకుంటారు. తదనంతరం 6.45 నిమిషాలకు మరుగు భారీ బహిరంగ సభ లో చంద్రబాబు నాయుడు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారుఈ సమావేశంలో పార్టీపట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు, ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్, బోడి వెంకటరావు ,పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ సత్యవతి దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని తుమ్మపాల గ్రామం వెంకుపాలెం రోడ్డు వద్ద గల దుర్గ మాంబ అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి విష్ణుమూర్తి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ , ఎంపీటీసీ పన్నీర్ వెంకట్రావు , కర్రీ వెంకట సన్యాసినాయుడు ( బాబి) పడాల గణపతి , ఆర్టీసీ సత్యనారాయణ , రాజారావు, కాండ్రేగుల చందు తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు పీ.వీ. స్ అప్పారావు ,చదరం శివ,తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలకు పురస్కారాలు

**విజయనగరం:** గ్రామాలు, మునిసిపల్ వార్డుల్లో అనునిత్యం తమ పరిధిలోని ప్రజలకు అందుబాటులో వుంటూ వెలకట్టలేని సేవలు అందిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లను సేవా పురస్కారాలతో గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా వారిని ఈ ఏడాది కూడా సేవా పురస్కారాలతో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రారంభిస్తుండగా జిల్లా స్థాయిలో కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. శ్రీబెల్లాన చంద్రశేఖర్, జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొంటున్నారు.

జిల్లాలో 9,997 మంది గ్రామ, వార్డు వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ వెల్లడించారు. అత్యున్నతమైన సేవా వజ్ర పురస్కారానికి 36 మంది, సేవారత్నకు 160, సేవామిత్రకు 9801 మంది ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వజ్ర పురస్కారం కింద ఎంపికైన వారికి రూ.30 వేలు, రత్న పురస్కారానికి రూ.20 వేలు, మిత్ర పురస్కారానికి రూ.10 వేలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పురస్కారాల కింద రూ.10.23 కోట్లు వాలంటీర్లకు నగదు మొత్తాలను వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని వెల్లడించారు.

జిల్లా స్థాయి కార్యక్రమం పూర్తయిన అనంతరం అన్ని మండలాలు, మునిసిపల్ వార్డుల్లో రోజుకు రెండు సచివాలయాల పరిధిలో పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించి అందజేయనున్నట్టు పేర్కొన్నారు. డి.ఎల్.డి.ఓ. నిర్మలాదేవి నేతృత్వంలో జిల్లాస్థాయి పురస్కారాల ప్రదాన కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అన్నమయ్య పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శారద నది ఒడ్డున ఉన్న అన్నమయ్య పార్కు డంపింగ్ యార్డ్ గా మారి పిచ్చి మొక్కలు తో అధ్వానంగా తయారవడంతో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి మండల అధ్యక్షలు వి. నర్సింగ్ యాదవ్ అధ్వర్యంలో అన్నమయ్య పార్కు ను బీజేపీ ప్రతినిధి బృందం సందర్శించి తక్షణమే అన్నమయ్య పార్కు ను తిరిగి పునరుద్ధరించాలని ప్రజా ఛార్జ్ షీట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగింది. దాంతో బీజేపీ డిమాండ్ కు పార్కు బాగు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు . ఇది బీజేపీ విజయం అని మండల ప్రెసిడెంట్ వి.నర్సింగ్ యాదవ్ తెలిపారు.పూర్తి స్థాయి లో పార్కు అభివృధి చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వుడా రమేశ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాలమరసెట్టి నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండబాబు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెడ్డి బెయిల్ రద్దు అంశంలో సీజేఐ అసహనం

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు సందర్భంగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇవేం ఉత్తర్వులంటూ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు.

ఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు సందర్భంగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బెయిల్ రద్దు చేసి ఫలానా రోజు మళ్లీ విడుదల చేయాలని ఉత్తర్వులు ఇవ్వడంపై సీజేఐ స్పందిస్తూ.. ఇవేం ఉత్తర్వులంటూ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. వివేకా హత్య కేసులో నిందితుడు (ఏ1) ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు ఉత్తర్వుల షరతును ఆయన కుమార్తె సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. హంతకులు బయట ఉంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని సునీత పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం.. విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసింది. సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ వచ్చే వారం పిటిషన్‌పై విచారణ జరపనుంది.



వివేకా హత్య కేసులో ఏ1గా ఉన్న ఎర్రగంగిరెడ్డి బెయిల్‌పై బయట ఉండటం వల్ల కేసు దర్యాప్తునకు ఆటంకం కలుగుతోందని.. సహకరించేందుకు ప్రజలెవరూ ముందుకు రావడం లేదని సీబీఐ గతంలో ఆరోపించింది. ఆ మేరకు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. ఏప్రిల్ 27న బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. మే 5లోపు సీబీఐ ఎదుట లొంగిపోవాలని ఎర్ర గంగిరెడ్డిని కోర్టు ఆదేశించింది. లొంగని పక్షంలో ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని సీబీఐకి సూచించింది.

వివేకా హత్య కేసు దర్యాప్తును జూన్ 30న ముగించాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జూన్ 30వ తేదీ వరకు దర్యాప్తునకు గడువు ఉన్నందున అప్పటివరకు మాత్రమే ఎర్ర గంగిరెడ్డిని రిమాండ్‌కు తరలించాలని బెయిల్ రద్దు తీర్పు వెల్లడించిన సమయంలో హైకోర్టు షరతు విధించింది. జూన్ 30 తర్వాత ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ ఇవ్వాలని సీబీఐ అధికారులను హైకోర్టు ఆదేశించింది. తీర్పు అనంతరం తన న్యాయవాది సూచన మేరకు మే 5న ఎర్రగంగిరెడ్డి సీబీఐ కోర్టులో లొంగిపోయారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే, హైకోర్టు షరతుపై తాజాగా సీజేఐ ధర్మాసనం అసహనం వ్యక్తం చేస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసింది.

## విమానం గాలిలో ఉండగా భారీ కుదుపులు

### ప్రయాణికులకు స్వల్ప గాయాలు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ నుంచి సిడ్నీకి బయలుదేరిన విమానం గాలిలో ఉండగానే ఒక్కసారిగా భారీగా కుదుపులకు గురైంది. ఈ ఘటనలో ఏడుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. దిల్లీలో మంగళవారం టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం (బి787-800) ఆకాశంలో ఉండగానే గాలి ఒత్తిడి కారణంగా కుదుపులకు గురైందని, అయితే అది ఆస్ట్రేలియాలోని సిడ్నీలో సురక్షితంగా ల్యాండ్ అయిందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) అధికార వర్గాలు బుధవారం వెల్లడించాయి. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలైన ఏడుగురికి.. విమానంలో ప్రయాణిస్తున్న ఓ వైద్యుడు, నర్సు ప్రాథమిక చికిత్స చేశారని, ఎవరూ ఆస్పత్రిపాలు కాలేదని డీజీసీఏ వర్గాలు తెలిపాయి. కుదుపుల సమయంలో విమానంలో 224 మంది ప్రయాణిస్తున్నారు.

## ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చలివేంద్రం ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఐఏఎస్ఈ యూనిట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరిపాలనా భవనం కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్సిటీ విద్యార్థులకు, ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతగా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కాలానుగుణంగా స్పందించడం, ప్రజలకు సేవ చేసే విధంగా నడుచుకోవడాన్ని వీసీ అభినందించారు. కార్యక్రమంలో ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, ప్రోగ్రాం అధికారిణి కె.ప్రసన్న, ఆచార్య టి.షారోన్ రాజు, డి.నాగరాజ్ కుమారి, ఉద్యోగులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## తనకు, ఆర్మీకి మధ్య ఘర్షణ తెచ్చేందుకు కుట్రలు: ఇమ్రాన్ ఖాన్

పాకిస్థాన్ విపత్తు దిశగా వెళ్తోందని, దేశం విచ్ఛిన్నం కావొచ్చునని పాక్ మాజీ ప్రధాని, తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ హెచ్చరించారు. తన పార్టీకి, ఆర్మీకి మధ్య ఘర్షణ వాతావరణం తెచ్చేందుకు అధికారంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. ఈ రాజకీయ అస్థిరతను తొలగించేందుకు ఎన్నికల నిర్వహణే మార్గమని చెప్పారు. తాను ఎట్టి పరిస్థితుల్లో దేశం విడిచి వెళ్లేది లేదని, చివరి శ్వాస వరకు ఇక్కడే ఉంటానన్నారు.

ఇక్కడి నుండి పరారై లండన్ లో ఉన్న నవాజ్ షరీఫ్ వంటి నేతలు ఈ దేశ రాజ్యాంగం గురించి ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు. దేశంలో వ్యవస్థలు, పాక్ ఆర్మీకి వస్తోన్న చెడ్డపేరు గురించి వారికి ఆలోచన ఉందా? అన్నారు. దేశం విపత్తు దిశగా వెళ్తోందని, అందుకే ఎన్నికలు నిర్వహించి, దేశాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. తాను ఆర్మీని విమర్శించానంటే తన పిల్లలను మందలించినట్లుగా భావించాలన్నారు. 70 శాతం మంది ప్రజలు తమకు అనుకూలంగా ఉన్నట్లు తాజా సర్వేలో వెల్లడైందన్నారు.

# కీచకుల చేతుల్లో బాలికలు విలవిల

## ఉపాధ్యాయుల లైంగిక వేధింపులు- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న పోక్సో కేసులు

రంపచోడవరం: గూడెంకొత్తవీధి మండలంలో రెండేళ్ల కిందట ఏకలవ్య పాఠశాలలో ఉన్న తన బావను చూడటానికి వచ్చిన బాలికపై అక్కడి ఉపాధ్యాయుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు ధైర్యంగా ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

.. గతంలో జి.మాడుగుల మండలంలో తోటి విద్యార్థినులతో కలసి బాలికలంతా వన సమారాధనకు వెళ్లారు. ఆ సమయంలో ముగ్గురు విద్యార్థినులపై అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. విద్యార్థినులు తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గత ఏడాది సీలేరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఓ విద్యార్థినిపై అక్కడ పని చేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీనిపై మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళనలు చేపట్టాయి. ప్రభుత్వం ఆ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని హైకోర్టు సీరియస్‌గా తీసుకుని జువైనల్ చట్టం ప్రకారం పలు ఆదేశాలు జారీ చేసింది. దీంతో గిరిజన సంక్షేమశాఖ కూడా బాలికల ఆశ్రమ పాఠశాలల్లో పురుష ఉపాధ్యాయులు ఉండరాదని, వసతి గృహాలకు ఇతరులెవ్వరూ ముందస్తు అనుమతులు లేకుండా ప్రవేశించరాదని ఉత్తర్వులను జారీ చేసింది. గత ఏడాది నుంచి ఈ నియమాలు గిరిజన ఆశ్రమ పాఠశాలలో అమలు జరుగుతున్నాయి.

ఐదు నెలల క్రితం రంపచోడవరం మండలం కాకవాడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి బాలికలు స్నానాలు చేస్తుంటే ప్రధానోపాధ్యాయిని పావని భర్త ప్రసాద్ చూడటంతో పాటు బాలికలపై అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో భయాందోళన చెందిన బాలికలు తమ తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. వారు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా విచారణ జరిపించారు. అప్పటికే హెచ్ఎం భర్త ప్రసాద్ పరారీలో ఉన్నాడు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు పాఠశాలను సందర్శించి వేధింపులకు గురైన బాలికలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. హెచ్ఎంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహించడంతో అప్పుడు సస్పెండ్ చేశారు.

**స్పర్శలో తేడాతో గుర్తింపు..**

ఆడపిల్లలు ఎదుగుతున్న క్రమంలో వారికి మంచి స్పర్శ ఏంటో.. చెడు స్పర్శ ఏంటో తెలియదు.. ఎవరు ఎందుకు తమను తాకుతున్నారో తెలియని వయసు వారిది. ఇలాంటి స్పర్శల గురించి ఓ స్వచ్ఛంద సంస్థ జడ్డంగి పాఠశాలకు వెళ్లి అవగాహన కల్పించింది. ఈ క్రమంలో సందేహాల గురించి పలువురు విద్యార్థినులు సంస్థ ప్రతినిధులతో మాట్లాడినప్పుడు కొంతమంది భయపడడాన్ని గుర్తించారు. వారికి ఎదురైన అనుభవాన్ని మాటల్లో చెప్పలేకపోయారు. మీ పేర్లు ప్రస్తావించకుండానే కాగితంపై రాసి ఇవ్వాలని అడగడంతో తమ పాఠశాలలో ఉపాధ్యాయులు తమను ఎక్కడెక్కడ తాకింది.. తాము ఏవిధంగా ఇబ్బంది పడింది వివరంగా రాసిచ్చారు. బాధిత బాలికలు తొమ్మిది, పదో తరగతులు చదువుతున్నారు. ఈ విషయాన్ని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తల్లిదండ్రులు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డీఈవోతో విచారణ జరిపించారు. వాస్తవమని తేలడంతో ఆ అయిదుగురిని సస్పెండ్ చేయడంతో పాటు వారిపై పోక్సో కేసు నమోదు చేయించారు.

... నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ గతేడాది తీర్పు వెలువడింది.

... గొలుగొండలో నమోదైన పోక్సో కేసులో ఓ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తూ గతేడాది డిసెంబర్‌లో విశాఖ న్యాయస్థానం తీర్పునిచ్చింది.

బుచ్చెయ్యపేట, నక్కపల్లిలో నమోదైన రెండు కేసుల్లోనూ జైలు శిక్షలు విధించారు. పోక్సో కేసుల్లో కఠిన శిక్షలు పడుతున్నా చిన్నారులపై అకృత్యాలకు అడ్డుకట్ట పడడం లేదు. బాల్యం, కౌమారదశలో లైంగిక వేధింపులతో ఇబ్బందులు పడుతున్న ఆడపిల్లలు ఎందరో ఉన్నారు. వారిలో కొందరే ధైర్యంగా బయటకు వచ్చి తమపై జరిగిన దాడి, అకృత్యాలను చెప్పగలుగుతున్నారు.. మరికొందరు భయంతో.. ఇంకొందరు అవగాహన లేక బయటపడలేక పోతున్నారు.

తల్లిదండ్రుల తర్వాత గురువులనే దైవంగా భావిస్తుంటారు. అలాంటి గురువులే కామాంధులుగా మారి తమపై వికృతచేష్టలకు పాల్పడుతుండడంతో ఆడపిల్లలు భయపడుతున్నారు. ఏది మంచో.. ఏది చెడో చెప్పాల్సిన ఉపాధ్యాయుల్లో కొందరు వక్రబుద్ధితో లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతో పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన అయిదుగురు ఉపాధ్యాయులు సభ్య సమాజానికి తలవంపులు తెచ్చేలా వ్యవహరించారు. తమ పిల్లల వయసున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో సస్పెండ్ అయ్యారు. వీరిపై పోక్సో చట్టం కింద కేసు పెట్టి కటకటాలపాల్జేయటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**అవగాహన కార్యక్రమాలు చేపడతాం..**

ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాలల్లో బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'గుడ్ టచ్...బ్యాడ్ టచ్'పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తాం. జూన్‌లో పాఠశాలలు తెరిచిన తర్వాత ఈ కార్యక్రమాన్ని చేపడతాం. సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేక సదస్సులను నిర్వహించి బాలికలపై జరుగుతున్న వేధింపులను తెలుసుకోవడంతో పాటు బాధ్యులపై చర్యలు చేపడతాం.

## పిఠాపురం నియోజకవర్గం లో ఎవరికీ అర్థం కాని జనసేన పార్టీ?

### నాయకులుగా చెప్పుకుంటున్న వారు తలో దారి? స్టేజ్ మీద బయటపడుతున్న తీరు?

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పిఠాపురం నియోజవర్గంలో జనసేన పార్టీకి ప్రత్యేకమైన అభిమానులు ఉండడం మరియు యువకుల్లో మంచి ఫాలోయింగ్ ఉండటం అన్నది అందరికీ తెలిసిన విషయం కానీ ఇక్కడ నాయకుల పరిస్థితి ఎవరికీ అర్థం కాని తీరులో ఉంది, ప్రతి ఒక్కరు నాయకులుగా చలామణి అవుతూ పార్టీ యొక్క పేరును ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని వాదనయితే పార్టీ శ్రేణుల్లో బలంగా వినిపిస్తున్నాయి. గతంలో పిఠాపురం జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యే సీటును మహిళలకు ఇవ్వడం ఆమెని ఇన్చార్జిగా నియమించడం వంటి చర్యలు జరిగాయి కానీ పిఠాపురంలో జనసేన పార్టీ మధ్య ఐక్యత ఎక్కడ చూసినా కనిపించదని వినిపిస్తున్న మాట కార్యక్రమాలు జరిగినప్పుడు స్టేజీల పైన వచ్చేసరికి నాయకులందరూ మేము ఒకటే అంటూ చిలకల పలుకులు పలుకుతూ ఎవరికి వారు గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని అది చూసేవారికి ఏ మాత్రం బాగోడం లేదని అది భవిష్యత్తులో జనసేన పార్టీకి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఏకతాటిపైకి రాకుండా సమావేశాల్లోనే వాదోపవాదంలో అధిష్టానం నుంచి నాయకులు వచ్చినప్పుడు కూడా వారి యొక్క బేధాభిప్రాయాలను స్టేజీలపైనే చూపించడం వంటి స్పష్టంగా జనసైనికులు అయితే చూస్తూ ఉన్నారు . ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ సీఎం గా చూడడమే అంటూ గ్రూపు రాజకీయాలను బలపరుస్తున్నారు. కొందరు మేము ఎప్పటినుంచో జనసేనకి పని చేస్తున్నామని కొందరేమో మేము అధిష్టానం చెప్పినట్టు పనిచేస్తున్నామని కొందరు ఏమో మేము అభిమానంతోని ప్రేమతో పని చేస్తున్నామని ఇలా రకరకాలుగా పార్టీలోని బేధాభిప్రాయాలకు దారిస్తున్నారని కార్యకర్తల్లో అనుమానాలు సందేహాలను ఉత్పన్నమయ్యేలాగా చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమాల్లో స్టేజ్ పైనే నాయకులు మధ్య ఉన్న భేదాభిప్రాయాలు స్పష్టంగా కనిపించాయి గౌరవించిన కొందరు తమకిష్టమైన నాయకులను కోసం ప్రస్తావిస్తూ కొందరు ఆ సమావేశాన్ని మరో దారి పట్టించిన విధానం అయితే ఉన్నది. అది కాకుండా ప్రస్తుతం జరుగుతున్న పాదయాత్రలు మరో చర్చ కింద పిఠాపురంలో జనసేన పార్టీకి ఐక్యతతో చేసిన పాదయాత్రలు కాకుండా ఒకరు ఒకరోజు మరొకరు ఒకరోజు చేస్తూ జనాల్లో సరికొత్త ప్రశ్నలను ఉద్భవించే లాగా చేస్తున్నారు ఎప్పటికైనా అధిష్టానం పిఠాపురం నియోజవర్గంలోని జనసేన పార్టీ పైన దృష్టి పెట్టి అందులో నాయకత్వం పైన దృష్టి పెట్టవలసిందిగా పలువురు కోరుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గం లోని యువకుల్లో పవన్ కళ్యాణ్ మీద ప్రేమ అభిమానాలు చాలా ఎక్కువ ఇక్కడ ఏదన్న విషయం మీద ఎవరినైనా కలవాలంటే ఒకరి తర్వాత ఒకరు గ్రూపుల కింద వెళ్లడమే కానీ ఐక్యత కనిపించడం లేదని స్పష్టంగా ఆ పార్టీలోనే కొందరు చెప్పడం మరొక విషయం ఇలాగుంటే ముందు ముందు పిఠాపురం నియోజకవర్గం లోని పార్టీ పరిస్థితి ఏంటో అన్నది ఎవరికి అర్థం కాని పరిస్థితి ఏ పార్టీలో అన్న పలానా నాయకత్వం నడుస్తుంది అన్న స్పష్టత ఉందేమో గాని పిఠాపురం నియోజకవర్గం లోని జనసేన పార్టీ ఏ విధంగా నడుస్తుంది అన్నది ఎవరికీ అర్థం కాని తీరుగా ఉంది. వచ్చిన రాజకీయ నాయకులు విభజించు పాలించు అనే తీరుపై పార్టీలోనే విభేదాలు తీసుకొస్తున్నారని కొందరిని వెళ్ళమంటూ ఆదేశాలను జారీ చేస్తూ జనసేన పార్టీని బలహీనపరుస్తున్నారని ఆరోపిస్తున్నారు . ఒకానొక సందర్భంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తాను అనడం మరొక విశేషం దృష్టి కలిగి ఉన్న పిఠాపురంలోనే జనసేన పార్టీ ఈ విధంగా ఉండటం అభిమానులకి జనసేన పార్టీ మీద ప్రేమ ఉన్నవారిని చాలా కలిసి వేస్తుంది ఇప్పటికన్నా పిఠాపురం పై దృష్టి పెట్టి జనసేన పార్టీ నాయకత్వం బలపరచాలని అందర్నీ ఏకతాటిపైకి తీసుకురావాలని అభిమానులైతే కోరుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గం లో అధిష్టానం నిర్మించిన నాయకులని చెప్పుకుంటే వారు తీరు మరొక విడ్డూరంగా ఉందని వారు పిఠాపురంలో జనసేన పార్టీని బలపరచలేకపోతున్నారని మరియు వారిని అందర్నీ ఏకతాటిపై తీసుకురావడం కార్యక్రమాలు చేయడంలో విఫలం అవుతున్నారని పార్టీలో ఉన్నవారే అనడం మరొక విచిత్రం వాళ్ల ఎదుటివారికి ప్రాముఖ్యత ఇస్తే వారి యొక్క ఉనికి ఎక్కడ కోల్పోతామని భయంతో పని చేస్తున్నారే గాని జనసేన పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అభిప్రాయంతో పనిచేయటం లేదని ఆరోపిస్తున్నారు.

# కమ్యూనిస్ట్ గాంధీ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



పుచ్చలపల్లి సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి లోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నారు. సహచరులు ఈయనను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. ఇతను నిరాడంబరత తో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరం లోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవారు.

పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించారు . తండ్రి వెంకట రామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఈయనకు సుందర రామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసారు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివారు. ఈయనను "కమ్యూనిస్టు గాంధీ" అని పిలుస్తారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఈయన సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధాన సభలోనూ అదే సైకిలును ఉపయోగించారు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులు తాయని పెళ్ళి కాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్నారు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశారు. 1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశారు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.

గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. ఈయనను నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశారు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరారు . అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యారు.

అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీనుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించారు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చారు. 1936లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకరు. ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీషు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపారు.

1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయిలో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యారు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్థిస్తూ తీర్మానం చేసింది. దీనిని "కలకత్తా థీసిస్" అంటారు. అప్పటి సాధారణ కార్యదర్శి బి.టి.రణదివే ఈ తీర్మానాన్ని బలంగా సమర్థించారు. తత్ఫలితంగా కమ్యూనిస్టు కార్యకర్తలు ఆయుధాలను సమకూర్చుకోవడం ప్రారంభించారు. త్రిపుర, తెలంగాణ, తిరువాన్కూరు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది తెలంగాణా సాయుధ పోరాటం

ఈ విధంగా తలెత్తిన పోరాటాలలో నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి ముఖ్యమైన నాయకులలో సుందరయ్య ఒకరు. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపారు. 1952 లో ప్రత్యేక పార్టీ సమావేశంలో మళ్ళీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. పార్టీ అత్యున్నత స్థాయి సంఘమైన "పొలిట్ బ్యూరో" సభ్యునిగా కూడా ఎన్నికయ్యారు . విజయవాడలో జరిగిన మూడవ పార్టీ కాంగ్రెసులోను, పాలక్కాడ్‌లో జరిగిన నాలుగవ పార్టీ కాంగ్రెసులోను కూడా కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు .

తరువాత అమృత్‌సర్‌లో జరిగిన ఐదవ పార్టీ కాంగ్రెస్‌లో సెంట్రల్ ఎక్జిక్యూటివ్ కమిటీకి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సమయంలోనే పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. 1962 లో చైనా భారతదేశం యుద్ధం సందర్భంగా, పార్టీ నాయకత్వంలో ఎస్.ఎ. డాంగే వర్గం భారత ప్రభుత్వాన్ని సమర్థించింది. అంతే కాకుండా చైనా, రష్యా విభేదాలు తలెత్తిన నేపథ్యంలో డాంగే వర్గం రష్యాకు అనుకూలమైన పంథాను సమర్థించింది. అయితే పి.సి.జోషి, రణదివే వంటి నాయకుల వర్గం ఈ విధానాన్ని రివిజనిస్టు మార్గంగా భావించింది. డాంగే వర్గాన్ని లెఫ్టిస్టులనీ, రణదివె వర్గాన్ని రైటిస్టులనీ అన్నారు.

లెఫ్టిస్టు వర్గంలో ఉన్న ప్రముఖ నాయకుడైన సుందరయ్య అమృత్‌సర్ సమావేశం సమయంలో పార్టీ నాయకత్వంలో అధికుల (డాంగే వర్గం) దృక్పథాన్ని వ్యతిరేకిస్తూ, తన బాధ్యతలన్నింటికీ రాజీనామా చేశారు. 1962 నవంబరులో, చైనా యుద్ధం సమయంలో సుందరయ్యను అరెస్టు చేశారు.

"తెలంగాణా ప్రజల పోరాటం - దాని పాఠాలు" అన్న నివేదికలో సుందరయ్య అప్పటి పరిస్థితులనూ, పార్టీ విధానాలనూ, పోరాట క్రమాన్నీ విశదంగా విశ్లేషించారు. సుందరయ్య తయారు చేసిన ఈ నివేదికను భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 1972 డిసెంబరు నెలలో విడుదల చేసింది.

పైన చెప్పిన విభేదాల ఫలితంగా అక్టోబరు-నవంబరు 1964 లో జరిగిన 7వ పార్టీ కాంగ్రెస్‌లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ చీలిపోయింది. అందులో లెఫ్టిస్టులనబడేవారు భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పేరుతో క్రొత్త పార్టీగా ఏర్పడ్డారు. ఆ పార్టీకి సుందరయ్య సాధారణ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఈ సమావేశం జరిగిన కొద్ది కాలంలోనే భారత జాతీయ కాంగ్రెసు పాలనలో ఉన్న భారత దేశ ప్రభుత్వం అనేక "సి.పి.ఐ-ఎమ్" నాయకులను అరెస్టు చేసింది. సుందరయ్య కూడా అలా అరెస్టయిన వారిలో ఒకడు. మే 1966 వరకు నిర్బంధంలో ఉన్నాడు. 1975-1977 కాలంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించినపుడు అరెస్టును తప్పించుకోవడానికి కోసం సుందరయ్య అజ్ఞాతంలోకి వెళ్ళారు..

1976 వరకు సుందరయ్య సి.పి.ఐ-ఎమ్ పార్టీ సాధారణ కార్యదర్శిగా అవిచ్ఛిన్నంగా కొనసాగారు. 1976 లో, ఎమర్జెన్సీ కొనసాగుతున్న సమయంలో, పార్టీలో పొడసూపుతున్న "రివిజనిస్టు" భావాలను వ్యతిరేకిస్తూ సుందరయ్య సాధారణ కార్యదర్శి పదవికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు.

1952 లో సుందరయ్య మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యారు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యారు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగారు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నారు.

తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు. వీరి భార్య లీల సుందరయ్య కూడా సి.పి.ఐ.-ఎమ్ పార్టీలో ఒక ముఖ్య నాయకురాలు.సుందరయ్య 1985, మే 19న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# న్యాయశాఖ నుంచి కిరణ్ రిజిజును బాధ్యతల నుంచి తొలగించిన కేంద్రప్రభుత్వం



దిల్లీ: కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర మంత్రుల్లో ఇద్దరి శాఖలను మార్చుతూ మోదీ సర్కారు నిర్ణయం తీసుకుంది. న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజును ఆ బాధ్యతల నుంచి తొలగించారు. కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్‌కు న్యాయమంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక రిజిజుకు భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి గురువారం ఓ ప్రకటన వెలువడింది.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. కేంద్ర మంత్రుల శాఖల్లో మార్పులు చేసినట్లు రాష్ట్రపతి భవన్ ఆ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం అర్జున్ మేఘ్వాల్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉండగా.. ఇకపై వీటితో పాటు న్యాయశాఖకు స్వతంత్ర మంత్రిగా వ్యవహరించనున్నారు. కాగా.. కేబినెట్ హోదా లేకుండా న్యాయశాఖను స్వతంత్ర మంత్రికి అప్పగించడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు ప్రస్తుతం భూవిజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చూస్తుండగా.. ఇప్పుడు ఆ శాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. జితేంద్ర సింగ్ వద్ద ఇప్పటికే శాస్త్ర, సాంకేతికాభివృద్ధితోపాటు పలు శాఖలు ఉన్నాయి.

వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక, అర్జున్ రామ్ మేఘ్వాల్.. రాజస్థాన్ నుంచి ఎంపీగా ఉన్నారు. ఈ ఏడాది చివర్లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

జడ్జీల నియామకానికి సంబంధించిన కొలీజియం వ్యవస్థపై కిరణ్ రిజిజు గతేడాది నవంబరులో కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చాలని అప్పట్లో ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు, కేంద్రం మధ్య అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈ పరిణామాల వేళ న్యాయశాఖ మంత్రి మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

# 22న కాకినాడలో మినీ మహానాడు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఈనెల 22వ తేదీన కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో మినీ మహానాడును నిర్వస్తున్నామని ఈ మహానాడుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులను ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ శతవసంతాల సందర్భంగా ఆయా జిల్లాల్లో నిర్వహించిన ఈ మినీ మహానాడులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈనెల 27, 28 తేదీల్లో రాజమండ్రిలో భారీ ఎత్తున మహానాడుని నిర్వహిస్తున్నామని 27న లక్ష మందికి, 28న రెండు లక్షల మందికి భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

గురువారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో జ్యోతుల విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం వంద రోజులు పూర్తి చేసుకుందని ఈ యాత్రలో తమ యువనేత లోకేష్ 1250 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు చెప్పారు. ఈ పాదయాత్రలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను లేవనెత్తి ప్రజా సమస్యలను ఎలిగెత్తి చాటడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు ప్రస్తుతం రైతు కంట కన్నీరు మిగులుతుందని వారిపై ప్రభుత్వానికి ఎటువంటి ప్రేమ లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని మండుటెండలో ఎండ పెడుతుంటే వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రైతు పండించిన ధాన్యం ఆర్బీఐ కేంద్రాల విధానాలు అమలు కావడం లేదని వారు ఏ రైస్ మిల్లుకు ధాన్యం తీసుకువెళ్లాలో చెప్తున్నారని అక్కడికి వెళ్లిన తర్వాత తేమ, తడి, మొలకలు వచ్చాయంటూ లారీకి సుమారు 20వేల రూపాయలు నష్టం వచ్చేలా విధానాలు రూపొందించడంతో రైతులు ఆ ధాన్యాన్ని తిరిగి తెచ్చేందుకు అదనపు భారం అవుతుందని గ్రహించి వారు చెప్పిన ధరకే ధాన్యమును అమ్ముతున్నారన్నారు. రైతు కంట కన్నీరు చూడడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. ఆర్ బి కే సూచించిన విధానాల అమలు చేయాలని వారు చెప్పిన ధరకే ధాన్యం కొనుగోలు చేయాలంటూ నవీన్ సూచించారు.

ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండీ జిలానీ, కోర్పు సాయి తేజ, బుర్రి సత్యనారాయణ, తూము కుమార్, చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# డి.ఎస్.పి దృష్టికి పట్టణంలోని పలు సమస్యలు ప్రజాసంఘాల ఐక్యవేదిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ చిన్ని యాదవ్, అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు ,నటభూషణ శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ ముగడ అప్పారావు యాదవ్ తదితరులు గురువారం అనకాపల్లి డి.ఎస్.పి ఆఫీస్ లో డి.ఎస్.పి సుబ్బరాజు ని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనకాపల్లి సిటీలో మెయిన్ రోడ్ లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లకు సెల్లార్లు లేక వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది, షాపులలో వస్తువులు కొనుగోలు చేసేందుకు వచ్చిన వాహనదారులు రోడ్డుమీద పార్కు చేసిన వాహనాలకి ట్రాఫిక్ వారు ఫోటోలు తీసి ఫైన్లు వేయటం వలన వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనకాపల్లి జిల్లాకే అతి పెద్ద హాస్పిటలైనా ఎన్టీఆర్ ఆస్పత్రి చుట్టుపక్కల రోడ్డు మీద వాహనాలు పార్కు చేయడం వలన ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉన్నది.. ఆ సెంటర్లో ట్రాఫిక్ పోలీస్ లను ఏర్పాటు చేయాలి..పట్టణంలో ప్రధాన కూడలిలో లోడింగ్ అన్లోడింగ్లకు గతంలో నిర్దిష్ట సమయంలో ఉండేది కానీ ఇప్పుడు ఏ సమయం పడితే ఆ సమయంలో లోడింగ్ అన్లోడింగ్ జరగడం వలన ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉన్నది .

. నిరుపయోగంగా ఉన్న విలువైన ప్రభుత్వ ఆస్తులు పాత కోర్టు బిల్డింగు, పాత రిజిస్టర్ ఆఫీస్ బిల్డింగ్, ఆర్ అండ్ బి బంగ్లా వంటి వాటి లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.అనకాపల్లి సిటీలో మెయిన్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో సీసీ కెమెరాలు లేకపోవడం వలన అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఆకతాయిలా ఆగడాలు అరికట్టేందుకు, కాలేజీలు ఉన్న ప్రధాన సెంటర్లలో పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలి.. అనకాపల్లి సిటీలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో గంజాయి స్మగ్లింగ్ జరగకుండా పోలీస్ ఏర్పాటు చేయాలని కోరారు. డిఎస్పి సుబ్బరాజు సమస్యలను విని తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారని ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు

# పోటీలలో విజేతలను అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత్ భారత్ అభియాన్ రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఉన్నత భారత్ అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా కళాశాలల వారీగా ఈ పోటీలను నిర్వహించారు. వీటిలో అత్యంత ప్రతిభకనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, యుబిఏ నోడల్ అధికారి ఆచార్య జి.నాగరాజ, ప్రాంతీయ సమన్వయకర్త బి.పావని, డాక్టర్ సోనీ హవీల, ఏన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు పరిశీలన



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10 వ వార్డులో గల తోట గరువు రాధాకృష్ణ కళ్యాణమండపం వెనుక ఉన్న సర్వేనెంబర్ 97 గెడ్డ స్థలంలో భవన నిర్మాణానికి కొందరు స్థానిక నాయకులు గెడ్డను కొంతమేర మట్టితో కప్పి ఆ స్థలంలో భవన నిర్మాణానికి పునాదులు వేసి పనులు చేపట్టారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం చిన్న గదిలి తహతాసిల్దార్ రమణయ్య ఆదేశాల మేరకు ఆర్. ఐ. ప్రవీణ్ సిబ్బందితో కలిసి పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేశారు. రెవెన్యూ అధికారులు కు అధికార పార్టీ నేతల ఒత్తిడి ఎక్కువ కావడంతో అక్రమ నిర్మాణాలపై ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఇలాంటి గెడ్డలు ఎన్ని ఆక్రమించినా పరిశీలించడం తప్ప అధికారులు చేసేదేమీ లేదు . ఇదే క్రమంలో మిగతా ఉన్న గెడ్డను కప్పేసి భవనలు నిర్మించిన ఆశ్చర్యపడా అవసరం లేదని స్థానిక ప్రజలు వాపోయారు. అదేవిధంగా తోటగరువు సర్వే నంబర్ 55 లో ఉన్న కొండను త్రవ్వి భవన నిర్మాణాలు చేపడుతున్న వాటిని పరిశీలించారు. అక్కడ నిర్మాణ పనులు నిలిపి వేయాలని అధికారులు చెప్పిన పట్టించుకోకపోవడం పై వెనుతిరిగారు. ఈ విషయంపై ఎమ్మార్వో దృష్టికి తీసుకు వెళ్తామని , అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ ఐ ప్రవీణ్ పేర్కొన్నారు.

## వైసీపీ ఇచ్చిన హామీలను కనీసం గుడివాడలోనైనా పూర్తిగా నెరవేర్చారా?

మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కనీసం గుడివాడలోనైనా పూర్తిగా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ప్రజా చార్జిషీట్‌పై చర్చకు సిద్ధమా అని ఆయన నిలదీశారు.

విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేపు గన్నవరం బస్టాండ్ దగ్గర బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కొడాలి నానికి చాలెంజ్ విసిరారు. "కొడాలి నాని వచ్చినా.. వైసీపీ పెద్దలు కట్టకట్టుకుని వచ్చినా నేను రెడీ. మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కనీసం గుడివాడలోనైనా పూర్తిగా నెరవేర్చామని చెప్పగలరా?" అని ప్రశ్నించారు.

2024లో రాష్ట్రంలో బీజేపీ నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో బీజేపీ ఎక్కువ పార్లమెంట్ స్థానాలను గెలవబోతోంది" అని చెప్పారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీని ఓడించాలని ప్రచారం చేసిన పార్టీలు.. ఇప్పుడు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాయని విమర్శించారు.

ఏపీలో వైసీపీకి అనుకూల ఓటే లేనప్పుడు.. చీలిక అనే ప్రస్తావనే రాదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో తాగేందుకు నీరు లేకపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతోందని మండిపడ్డారు. 'రేపు గన్నవరంలో బీజేపీ రాష్ట్ర స్థాయి సమావేశం జరుగనుంది. భవిష్యత్ కార్యాచరణ, పార్టీ వ్యవహరించాల్సిన తీరు సహా పలు అంశాలపై కీలక చర్చ జరుగుతుంది" అని వెల్లడించారు.


Lawsons bay colony New/old flats for sale
NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.
Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing,
Lift car parking generator available,
5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

FLAT for SALE
MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

R. Srinivas 7981954707 9492245242
Email : raos.rayavarapu@gmail.com
Shreyansh
BUILD CARE SOLUTIONS
WATER PROOFING WORKS
* Pressure Grouting
* Terrace Water Proofing
* Epoxy Works
* Anchoring Works
* Bath Room Groutings
* Pest Controls
* Painting Works
SUJATHANAGAR, PENDURTHI, VISAKHAPATNAM.

RAMYA GRAND
SERVICE APARTMENT
83097 69408
70323 36399
Address :
Plot No.399, D.No. 10-53,
Near NTR Beach Road
Visalakshi Nagar, Visakhapatnam

Star Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all types of civil works.If any one required please contact me
Osr sastry
Sri sitarama constructions
Ph:9293169255

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

VeVaibhav Enterprises
CONTACT
S R VISHWANATH
9849303562
CCTV SECURITY SURVEILLANCE 24/7
WE HELP PEOPLE TO SECURE THEMSELVES

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

Pressure Pan
3 Litres & 5 Litres
Made of Stainless steel
INDUCTION BASE
Sri Lakshmi metal stores
98 49 11 62 61

WANTED DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.